



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 1 సంచిక : 363 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు బుధవారం 2 సెప్టెంబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :363 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE WED 2 SEPTEMBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




## హైకోర్టులో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు భారీ ఊరట

- శాంతా శ్రీరామ్ కన్ స్ట్రక్షన్స్ కేసులో రంగనాథ్‌ను కమిషనర్‌గా తొలగించాలన్న సింగిల్ బెంచ్
- సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సవాల్ చేసిన రంగనాథ్
- విచారణ చేపట్టి, సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సస్పెండ్ చేసిన హైకోర్టు డివిజన్ బెంచ్

పెన్ పవర్ డెస్క్:హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కు తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. రంగనాథ్‌ను కమిషనర్ బాధ్యతల నుంచి తప్పించాలంటూ సింగిల్ జడ్జి

- మిగతా 2లో

## సింధు జలాల వివాదం.. నీటిని ఆయుధంగా వాడొద్దన్న పాకిస్థాన్ ప్రధాని

- ఎస్‌సీఓ సదస్సులో సింధు జలాల ఒప్పందంపై పాక్ ప్రధాని ప్రస్తావన
- నీటిని రాజకీయ ఆయుధంగా వాడరాదని షెహబాజ్ షరీఫ్ వ్యాఖ్య
- హేగ్ మధ్యవర్తిత్వ కోర్టు తీర్పును తీవ్రంగా వ్యతిరేకించిన భారత్
- పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఒప్పందాన్ని నిలిపివేసినట్లు స్పష్టం చేసిన ఇండియా

- మిగతా 2లో



## స్థానిక సంస్థల ఎన్నికలను ఛాలెంజ్‌గా తీసుకోవాలి

- ప్రతి స్థానంలో పోటీకి సిద్ధం కావాలి.
- ఏకగ్రీవాలకు అవకాశం ఇవ్వకుండా కార్యాచరణ రూపొందించాలి.
- అధికార బలం, పోలీసుల ఒత్తిళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలి.
- కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని జగన్ భరోసా.
- వైఎస్సార్‌సీపీ పాలనలో జరిగిన మేలును ప్రతి ఇంటికీ వివరించాలి.
- కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలి.
- ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడాలి.
- గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి.



పెన్ పవర్ డెస్క్:స్థానిక సంస్థల ఎన్నికలను ఛాలెంజ్‌గా తీసుకుని ప్రతి స్థానంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు పోటీ చేసేలా ఇప్పటి నుంచే సిద్ధం కావాలని ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

- మిగతా 2లో



## పాక్ దుర్బుద్ధి.. మోదీ లేకుండా ఎస్‌సీఓ గ్రూప్ ఫొటో

- గ్రూప్ ఫొటో నుంచి మోదీని పాక్ తొలగించింది
- రౌండ్‌టేబుల్ వీడియోలోనూ మోదీ భాగాన్ని ఎడిట్ చేసింది
- పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఖాతాల్లో ఫొటో, వీడియో షేర్
- మోదీ మాత్రం పూర్తి గ్రూప్ ఫొటోను షేర్ చేశారు
- ఉగ్రవాదం వ్యూహాత్మక సంపద కారాదని మోదీ స్పష్టం చేశారు
- పాక్ చర్యలపై నెటిజన్ల విమర్శలు

- మిగతా 2లో



## ఉత్తరాంధ్ర చరిత్రలో అపురూప ఘట్టం..

### నేడు పాయకరావుపేటలో గోదావరి జలాలకు సీఎం చంద్రబాబు జల హారతి

- పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి జిల్లాకు గోదావరి జలాలు
- నేడు పాయకరావుపేటలో జలాలకు హారతి ఇచ్చి విడుదల చేయనున్న సీఎం చంద్రబాబు
- 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 5.23 లక్షల మందికి తాగునీరు అందించే లక్ష్యం
- నాలుగు నదులు, తూర్పు కనుమలు దాటుతూ సాగిన కాలువ నిర్మాణం
- భవిష్యత్తులో ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి అనుసంధానం చేసి 8 లక్షల ఎకరాలకు నీరు

- మిగతా 2లో

## బటన్ నొక్కడం కాదు.. ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు ఇస్తున్నాం

- మొగల్తూరులో చంద్రబాబు సభ
- పేదల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వెల్లడి
- మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, డ్వాక్రా సంఘాలకు ప్రోత్సాహం అందిస్తామని హామీ
- నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే తన ఆశయమని స్పష్టీకరణ
- పెట్టుబడులను ఆకర్షించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని భరోసా



పెన్ పవర్ డెస్క్:“గత పాలకులు బటన్ నొక్కి చేతులు దులుపుకొన్నారు, రోడ్ల నిండా గుంతలు పెట్టారు. కానీ మేం అలా కాదు.. ప్రతి అవ్వాతాత ఇంటికి వచ్చి వారికి గౌరవంగా పెన్షన్ అందిస్తున్నాం” అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పేదల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అనే మూడు సూత్రాలతో ముందుకు సాగుతోందని ఆయన పునరుద్ఘాటించారు. పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం నియోజకవర్గంలోని మొగల్తూరులో మంగళవారం నిర్వహించిన ‘పేదల సేవలో ప్రజా వేదిక’ కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని ఆయన ప్రారంభించి ప్రసంగించారు.

గత ప్రభుత్వ హయాంలో పెన్షన్ల కోసం వృద్ధులు, దివ్యాంగులు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సిన దుస్థితి ఉండేదని, తమ ప్రభుత్వం ఆ విధానానికి స్వస్తి పలికిందని చంద్రబాబు అన్నారు. వాలంటీర్ వ్యవస్థను దుర్వినియోగం చేసిన గత పాలకుల తీరును ఆయన తప్పుబట్టారు. ఇప్పుడు తాము నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి, పెంచిన పెన్షన్లను అందిస్తూ వారి ఆత్మగౌరవాన్ని నిలబెడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా తన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్న చంద్రబాబు, 31 ఏళ్ల క్రితం ఇదే రోజు (సెప్టెంబరు 1) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణస్వీకారం చేశానని, అప్పటి నుంచి ప్రజా చైతన్యం, ప్రజా భాగస్వామ్యమే ధ్యేయంగా పనిచేస్తున్నానని తెలిపారు. ఇప్పటివరకు పెన్షన్ల రూపంలో రూ.73,507 కోట్లు అందించామని, గత రెండేళ్లలో సంక్షేమ పథకాల

- మిగతా 2లో

## విజయసాయిరెడ్డిని సజ్జల కొట్టింది నిజమే

పెన్ పవర్ డెస్క్:‘దేశవిదేశాల నుంచి ఆంధ్రులు వచ్చి ఓట్లు వేసి కూటమిని గెలిపించారు. కూటమి ప్రభుత్వ ఘనవిజయం ఒకచరిత్ర.. వైకాపా ఘోర పరాజయం కూడా చారిత్రకఘట్టం’ అని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మీడియా మాట్లాడుతూ.. కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతూ వైకాపా వికృత రాజకీయం చేస్తుందన్నారు. హిందూ మతానికి ఘోర

- మిగతా 2లో



## అక్షర ఆంధ్రకు అద్భుత ఫలితాలు..

### వచ్చే సెప్టెంబరుకు 100 శాతం అక్షరాస్యత:

- పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య శాఖలపై మంత్రి నారా లోకేశ్ సమీక్ష
- వచ్చే ఏడాది సెప్టెంబర్ నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధనకు పక్కా ప్రణాళికలు
- అక్షర ఆంధ్ర కార్యక్రమంతో ఏడాదిలో 25 లక్షల మందికి అక్షరజ్ఞానం
- బడిబయట ఉన్న 1.64 లక్షల మంది పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని ఆదేశం
- మధ్యాహ్న భోజనంపై ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని తల్లిదండ్రులకు, టీచర్లకు సూచన
- ఇంటర్ విద్యార్థులకు ‘తల్లికి వందనం’ కింద రూ.1051 కోట్ల ఆర్థిక సాయం

- మిగతా 2లో



## రైతు ఇంటికి సీఎం విజయ్.. బామ్మకు సర్‌ప్రైజ్ గిఫ్ట్

- సేలం జిల్లాలో తమిళనాడు సీఎం విజయ్ పర్యటన
- రైతు ఇంట్లో ఆకస్మికంగా ఆగిన ముఖ్యమంత్రి
- సీఎంను చూసి ఆనందంతో ఉబ్బితబ్బిబ్బైన బామ్మ
- తన కళ్లజోడును బామ్మకు బహుమతిగా ఇచ్చిన విజయ్

పెన్ పవర్ డెస్క్:తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తన పర్యటనలో ఒక రైతు కుటుంబానికి అనూహ్య రీతిలో ఆశ్చర్యాన్ని కలిగించారు. మంగళవారం సేలం జిల్లాలో పర్యటించిన ఆయన, ఒక గ్రామంలో ఆకస్మికంగా

- మిగతా 2లో



## ల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ అమలుకు లైన్ క్లియర్..

- కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై స్టే ఎత్తివేసిన హైకోర్టు
- తెలంగాణ ప్రభుత్వానికి అనుకూలంగా డివిజన్ బెంచ్ తీర్పు
- సింగిల్ జడ్జి ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను రద్దు చేసిన ధర్మాసనం
- ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో జోక్యంపై కీలక వాదనలు
- పథకాల అమలుకు తొలగిన అడ్డంకులు

- మిగతా 2లో




## 1,000 దాటిన మరణాలు.. 700 మృతదేహాలు సామూహిక ఖననం

పెన్ పవర్ డెస్క్:నేపాల్ వరదల్లో గల్లంతైన వారి కోసం ఆరో రోజూ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఇప్పటివ రకు 1003 మృతదే హాలను సహాయక బృందాలు వెలికితీశాయి. సుమారు 4వేల మంది ఆచూకీ ఇంకా లభించలేదు.

- మిగతా 2లో



# బటన్ నొక్కడం కాదు..
# ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు ఇస్తున్నాం

- మొదటి పేజి తరువాయి
కోసం రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేశామని వివరించారు.

**మహిళా సాధికారత నుంచి సామాజిక న్యాయం వరకు**

మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చంద్రబాబు అన్నారు. పొదుపు ఉద్యమానికి శ్రీకారం చుట్టిన డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలను ఆర్థికంగా నిలబెట్టామని, ఇప్పుడు 'దీపం-2.0' పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించి వారిని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతున్నామని చెప్పారు. గత ఏడాది లక్ష మంది డ్వాక్రా మహిళలు ఎంఎస్ఎంఈలుగా ఎదిగారని, ఈ లక్ష్యాన్ని మరింత పెంచుతామని, వారు తయారు చేసే ఉత్పత్తులకు 'స్వయం' బ్రాండ్‌తో మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే 'స్త్రీశక్తి' కార్యక్రమం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించి వారిపై ఆర్థిక భారం తగ్గించామని అన్నారు.

సంక్షేమం అంటే కేవలం డబ్బులు పంచడం కాదని, అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధిలోకి తీసుకురావడమేనని సీఎం పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల్లో ఇంకా ఉన్న వెనుకబాటుతనాన్ని రూపుమాపేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా వడ్డెర్లకు మైనింగ్‌లో, గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో రిజర్వేషన్లు కల్పించామని, మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ వర్గీకరణను అమలు చేసి సామాజిక న్యాయం చేశామని గుర్తుచేశారు.

**అభివృద్ధి, సాంకేతికతతో నవశకం**

నదుల అనుసంధానంతో రాష్ట్రంలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కరవు నేలకు కృష్ణా జలాలు అందించామని, శ్రీశైలం నుంచి మార్కాపురం వరకు నీళ్లు పారించడం తన జీవితంలో ఎనలేని ఆనందాన్ని ఇచ్చిందన్నారు. రేపు గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు తరలించబోతున్నామని, గోదావరి నీటిని అనకాపల్లి, విశాఖ మీదుగా వంశధార వరకు తీసుకెళ్తామని ప్రకటించారు.

గత పాలకులు పరిశ్రమలను తరిమేసి యువత భవిష్యత్తును అంధకారం చేశారని విమర్శించారు.

తమ ప్రభుత్వం పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షిస్తోందని, విద్యుత్ సంస్థలను సమర్థంగా నిర్వహిస్తూ 'ట్రూ డౌన్' ద్వారా ఛార్జీల భారాన్ని తగ్గించామని తెలిపారు. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను కేవలం రూ.1.5కే అందిస్తున్నామని, ప్రపంచ మార్కెట్లో ఏపీ ఆక్వా ఉత్పత్తులను అగ్రస్థానంలో నిలుపుతామని అన్నారు. ప్రజా పాలనలో సాంకేతికతను విరివిగా ఉపయోగిస్తామని, ఏఐ ట్యూటర్, ఏఐ డాక్టర్ వంటి వ్యవస్థలను ప్రజలకు అందుబాటులోకి తెస్తామని, 1.60 కోట్ల కుటుంబాలకు ఆన్‌లైన్‌లోనే ప్రభుత్వ సేవలు అందించే వ్యవస్థను రూపొందిస్తామని వెల్లడించారు. నర్సాపురం అభివృద్ధికి ఆక్వా కల్చర్ యూనివర్సిటీ, డంప్ యార్డు, డెల్టా ఆధునికీకరణ పనులు చేపడతామని హామీ ఇచ్చారు.

**ఏకగ్రీవాలు వద్దనడం వారి ఓటమి భయానికి నిదర్శనం**

రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఎన్డీఏ కూటమిదే విజయమని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఓటమి భయంతోనే 'గొడ్డలి పార్టీ' స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా అడ్డుకునేందుకు కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఏకగ్రీవాలను వద్దనడం వారి ఓటమి భయానికి నిదర్శనమని, గతంలో ప్రభుత్వాలే ఏకగ్రీవాలను ప్రోత్సహించాయని గుర్తుచేశారు. ఆయారాం-గయారాంలను అరికట్టేందుకు మేయర్, చైర్మన్ ఎన్నికలను ప్రత్యక్ష పద్ధతిలో పెట్టామని తెలిపారు. బీసీ రిజర్వేషన్లను కూడా తగ్గించి ఆ వర్గాలకు అన్యాయం చేశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్, ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడిటర్ వ్యూ

### సింధు జలాల వివాదం..
### నీటిని ఆయుధంగా వాడొద్దన్న పాకిస్థాన్ ప్రధాని

షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సు వేదికగా భారత్-పాకిస్థాన్ మధ్య సింధు జలాల ఒప్పందం వివాదం మరోసారి చర్చనీయాంశమైంది. మంగళవారం ఈ అంశాన్ని ప్రస్తావించిన పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, నీటిని ఎట్టి పరిస్థితుల్లోనూ రాజకీయ అస్త్రంగా మలుచుకోకూడదని భారత్‌ను ఉద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ ఒప్పందాలను వాటి అసలు స్ఫూర్తికి అనుగుణంగా అమలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. హేగ్‌లోని శాశ్వత మధ్యవర్తిత్వ న్యాయస్థానం సింధు జలాల ఒప్పందం చెల్లుబాటును సమర్థిస్తూ, వివాద పరిష్కార యంత్రాంగం కొనసాగుతుందని తీర్పు వెలువరించిన మరుసటి రోజే షెహబాజ్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే, ఈ న్యాయస్థానం తీర్పును భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. అసలు, ఆ కోర్టు ఏర్పాటే చట్టవిరుద్ధమని, దాని పరిధిని తాము గుర్తించబోమని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇప్పటికే స్పష్టం చేసింది. సదరు ట్రైబ్యునల్ విచారణలో భారత్ పాల్గొనలేదని, ఆ తీర్పులు తమ జలవిద్యుత్ ప్రాజెక్టులపై ఎలాంటి ప్రభావం చూపబోవని తేల్చిచెప్పింది. 2025 ఏప్రిల్‌లో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసింది. తాజా తీర్పు వెలువడినప్పటికీ, ఈ విషయంలో తన వైఖరిలో ఎలాంటి మార్పు లేదని భారత్ పునరుద్ఘాటించింది. ఇదే ఎస్‌సీఓ సదస్సులో ప్రసంగించిన భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఉగ్రవాదంపై పోరాటంలో ద్వంద్వ ప్రమాణాలు పాటించడం తగదని హెచ్చరించారు. ఉగ్రవాదానికి అందుతున్న నిధులు, నియామకాలు, సురక్షిత స్థావరాలను కూకటివేళ్లతో పెకిలించాలని పిలుపునిచ్చారు. ఈ పరిణామాలతో భారత్-పాకిస్థాన్ మధ్య ఇప్పటికే నెలకొన్న ఉద్రిక్తతల మధ్య సింధు జలాల వివాదం మరోసారి కీలక అంశంగా మారింది.

## హైకోర్టులో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు భారీ ఊరట

- మొదటి పేజి తరువాయి
ఇచ్చిన తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ రద్దు చేసింది. అనంతరం ఈ కేసు తదుపరి విచారణను నవంబర్ 3వ తేదీకి వాయిదా వేసింది. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, లోతుకుంట గ్రామంలోని సర్వే నెంబర్లు 1, 2లలో ఉన్న సుమారు 40 ఎకరాల భూమిలో ఈ నెల 17న అధికారులు కూల్చివేతలు చేపట్టారు. ఈ చర్యను సవాలు చేస్తూ శాంతా శ్రీరామ్ కన్ స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా గతంలో సింగిల్ జడ్జి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

కోర్టు ఆదేశాలను పదేపదే ఉల్లంఘించే అధికారులు చట్టబద్ధమైన పాలనకు ప్రమాదకరమని, అలాంటి వ్యక్తులు బాధ్యతాయుతమైన పదవుల్లో కొనసాగకూడదని సింగిల్ జడ్జి అభిప్రాయపడ్డారు. గత ఐదేళ్లలో 9,290 కోర్టు ధిక్కరణ కేసులు పెండింగ్‌లో ఉండగా, కేవలం ఏడాదిన్నర కాలంలోనే ఒక్క రంగనాథ్‌పైనే 63 కేసులు నమోదు కావడం అసాధారణమని కోర్టు పేర్కొంది. ఈ నేపథ్యంలోనే ఆయనను హైడ్రా కమిషనర్ పదవి నుంచి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. అయితే, సింగిల్ జడ్జి ఇచ్చిన ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ రంగనాథ్ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, తాజాగా డివిజన్ బెంచ్ ఆ తీర్పును రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది.

## స్థానిక సంస్థల ఎన్నికలను ఛాలెంజ్‌గా తీసుకోవాలి

- మొదటి పేజి తరువాయి
ఎక్కడా ఏకగ్రీవాలకు అవకాశం ఇవ్వకుండా గ్రామాలు, వార్డుల వారీగా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. పులివెందుల పర్యటనలో భాగంగా భాకరాపురం క్యాంప్ కార్యాలయంలో వైఎస్ జగన్ ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలు, వినతులను ఆయన ఓపికగా విన్నారు. అనంతరం పార్టీ నాయకులతో మాట్లాడి స్థానిక సంస్థల ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. అధికార బలం, పోలీసులను అడ్డుపెట్టుకుని ఒత్తిళ్లు, దౌర్జన్యాలకు పాల్పడితే ధైర్యంగా, సంఘటితంగా ఎదుర్కోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రజలకు జరిగిన మేలును ప్రతి ఇంటికీ వివరించాలని జగన్ సూచించారు. గ్రామ సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థ, నాడు--నేడు, ఆరోగ్యశ్రీ, రైతులు, మహిళలు, విద్యార్థులు, పేదలకు అందించిన సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలపై నిరంతరం పోరాడాలని పార్టీ శ్రేణులకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను విజయవంతంగా ఎదుర్కొనేందుకు గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసి నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## విజయసాయిరెడ్డిని సజ్జల కొట్టింది నిజమే

- మొదటి పేజి తరువాయి
అన్యాయం జరిగిందని ఎలా మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. ఆలయాల్లో రథాలు తగులబడినప్పుడు, విగ్రహాల తలలు తెగ్గొట్టినప్పుడు, సింహాలు చోరీకి గురైనప్పుడు వైకాపా నేతల నోళ్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఏపీని అస్థిరం చేయాలని ఓ భయానక వాతావరణం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. పరిశ్రమలు, పెట్టుబడులు రాకూడదని ఫేక్ వీడియోలతో ప్రచారాలు చేస్తే.. చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. వైకాపా క్రెడిట్ చోరీ చూస్తుంటే నాగార్జునసాగర్, సోమశిల, తెలుగుగంగ ప్రాజెక్టులు కట్టింది జగన్ అని చెప్పేట్టు ఉన్నారని ఎద్దేవా చేశారు. "విజయసాయిరెడ్డి నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు ఎంత నీచంగా, ఘోరంగా మాట్లాడారో అందరికీ తెలుసు. విజయసాయిని సజ్జల కొట్టింది నిజమే. మంగళగిరిలో ప్లీనరీ జరిగేటప్పుడు వేదికపై ఎవరితో మాట్లాడించాలనే దానిపై ఇద్దరి మధ్య వివాదం తలెత్తి, మాటామాటా పెరిగి కొట్టింది వాస్తవమే. విజయసాయిరెడ్డి 72 అవమానాలు జరిగాయని చెప్పారు. నాకు ఒక్కడికే తెలిసి మరో ఘోర అవమానం జరిగింది. తన సొంతూరైన తాళ్లపూడికి వచ్చినప్పుడు.. కాకుపల్లి సెంటర్‌లో వంద వాహనాలతో ఘనంగా స్వాగతం పలికారు. దానిపై విజయసాయిని సజ్జల నీచాతినీచంగా దూషించారు. ఆ మాటలు నా నోటితో నేను చెప్పలేను" అని కోటంరెడ్డి అన్నారు.

## రైతు ఇంటికి సీఎం విజయ్.. బామ్మకు సర్‌ప్రైజ్ గిఫ్ట్

- మొదటి పేజి తరువాయి
ఆగి స్థానిక ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఒక వృద్ధురాలు చూపిన ఆత్మీయతకు ముగ్ధుడైన ఆయన, తాను ధరించిన కళ్లజోడును ఆమెకు బహుమతిగా అందించి అందరినీ ఆశ్చర్యపరిచారు. సేలం జిల్లాలోని మెట్టూరు డ్యామ్ గేట్లను తెరిచి, సాగునీటిని విడుదల చేసే క్రమంలో ముఖ్యమంత్రి విజయ్ అక్కడికి చేరుకున్నారు. కార్యక్రమం ముగించుకుని చెన్నైకి తిరుగుప్రయాణమైన ఆయన, మార్గమధ్యలోని చిన్నకావూరు గ్రామం వద్ద తన కాన్వాయ్‌ను నిలిపివేశారు. నేరుగా రామస్వామి అనే రైతు నివాసానికి వెళ్లి ఆ కుటుంబ సభ్యులను పలకరించారు. ముఖ్యమంత్రి స్వయంగా తమ ఇంటికి రావడంతో ఆ కుటుంబ సభ్యులు, గ్రామస్థులు హర్షాతిరేకలు వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఒక వృద్ధురాలు ముఖ్యమంత్రిని చూడగానే అమితానందానికి లోనయ్యారు. ఆత్మీయంగా ఆయన్ను ఆలింగనం చేసుకుని, చేతిని గట్టిగా పట్టుకుని తన అనురాగాన్ని చాటుకున్నారు. అనంతరం తన పెరట్లోని తోటను ఆయనకు చూపించారు. ఆమె అభిమానానికి చలించిన విజయ్, తక్షణమే తాను ధరించిన కళ్లజోడును తీసి ఆమెకు బహుమతిగా ఇచ్చారు. ఆ తర్వాత గ్రామంలోని వృద్ధులకు చీరలు, పంచెలు పంపిణీ చేసి అక్కడి నుంచి నిష్క్రమించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా, విజయ్ ఆ బామ్మకు బహూకరించిన సన్ గ్లాసులు వరల్డ్ క్లాస్ సంస్థ 'క్రిస్టియన్ డయోర్' తయారు చేసినవి. వీటి ధర రూ.50 వేలకు పైనే ఉంటుంది.

### ఉత్తరాంధ్ర చరిత్రలో అపురూప ఘట్టం..నేడు పాయకరావుపేటలో
## గోదావరి జలాలకు సీఎం చంద్రబాబు జల హారతి

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల సాగునీటి కలను సాకారం చేస్తూ గోదారమ్మ ఆ ప్రాంతంలోకి అడుగుపెడుతోంది. పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలు అనకాపల్లి జిల్లా వరకు పరుగులు పెడుతున్నాయి. నాలుగు నదులను, తూర్పు కనుమల కొండలను దాటుకుని వస్తున్న ఈ జలధార, ఉత్తరాంధ్ర బీడు భూములను సస్యశ్యామలం చేసేందుకు సిద్ధమైంది. ఈ చారిత్రక ఘట్టానికి గుర్తుగా, ముఖ్యమంత్రి చంద్రబాబు (సెప్టెంబరు 2) అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో గోదావరి జలాలకు 'జల హారతి' ఇచ్చి లాంఛనంగా విడుదల చేయనున్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఈ ఏడాదిలోనే అనకాపల్లికి నీళ్లు అందించి, కూటమి ప్రభుత్వం తన సంకల్పాన్ని నిలబెట్టుకుంది.

మంగళవారం మధ్యాహ్నం 2:20 గంటలకు పాయకరావుపేటకు చేరుకోనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, కాలువపై నిర్మించిన రెగ్యులేటర్‌ను ప్రారంభించి నీటిని విడుదల చేస్తారు. అనంతరం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమంతో ఉత్తరాంధ్ర సాగునీటి చరిత్రలో ఒక నూతన అధ్యాయం ప్రారంభం కానుంది.

**కొండలు, నదులు దాటిన ఇంజనీరింగ్ అద్భుతం**

గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు తరలించడం అనేది ఒక గొప్ప ఇంజనీరింగ్ అద్భుతం. ఈ ప్రయాణంలో పంపా, తాండవ, వరాహ, శారద వంటి నాలుగు నదులను, ఏలేరు కాలువను, తూర్పు కనుమలను దాటాల్సి వచ్చింది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.4,192 కోట్లు వెచ్చించి అధునాతన సాంకేతికతతో నిర్మాణాలు చేపట్టింది. కొన్నిచోట్ల నదుల ప్రవాహానికి ఎగువన అక్విడెక్టులు, మరికొన్ని చోట్ల ప్రవాహానికి దిగువన సైఫన్లు నిర్మించారు. ముఖ్యంగా ఏలేరు నది గర్భం కింద నుంచి గోదావరి నీటిని తరలించేందుకు సైఫన్‌ను, పంపా నదిపై 30 మీటర్ల లోతు పునాదులతో భారీ అక్విడెక్టును నిర్మించారు. 10,634 క్యూసెక్కుల నీటి ప్రవాహాన్ని తట్టుకునేలా తాండవ నదిపై 447 మీటర్ల పొడవున అక్విడెక్టు నిర్మాణం చేపట్టడం ఈ ప్రాజెక్టు సంక్లిష్టతకు నిదర్శనం.

**లక్షల ఎకరాలకు భరోసా.. భవిష్యత్తుకు మార్గం**

ప్రస్తుతం విడుదల చేస్తున్న నీటితో నాలుగు జిల్లాల పరిధిలో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 5.23 లక్షల మందికి తాగునీరు అందనుంది. ఒక్క అనకాపల్లి జిల్లాలోనే 1.50 లక్షల ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం కలగనుంది. దీంతోపాటు జిల్లాలోని 110 చెరువులను నింపేందుకు జలవనరుల శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. పుష్కర ఆయకట్టు కింద 1.48 లక్షల ఎకరాలు, ఏలేరు కింద 80 వేల ఎకరాలు, పంపా, తాండవ, వరాహ తదితర ఆయకట్టుల కింద మరో 58,000 ఎకరాలకు పైగా భూమి స్థిరీకరణ జరగనుంది.

వచ్చే ఏడాది నాటికి ఈ జలాలను విశాఖపట్నం వరకు పొడిగించి, ఆపై ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి అనుసంధానించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. 213 కిలోమీటర్ల పొడవైన ఈ ఎడమ కాలువ ద్వారా మొత్తం 23.44 టీఎంసీల నీటిని వినియోగంలోకి తెస్తారు. ఈ బృహత్తర ప్రణాళిక పూర్తయితే అనకాపల్లి, విశాఖ, విజయనగరం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లోని మెట్ట ప్రాంతాలతో సహా మొత్తం 8 లక్షల ఎకరాలకు సాగు, తాగునీరు అంది, ఉత్తరాంధ్ర స్వరూపమే మారిపోనుంది.

## అక్షర ఆంధ్రకు అద్భుత ఫలితాలు..
## వచ్చే సెప్టెంబరుకు 100 శాతం అక్షరాస్యత:

రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేసి, సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. 'అక్షర ఆంధ్ర' కార్యక్రమం ఉద్యమంలా సాగుతోందని, దీని ద్వారా వచ్చే ఏడాది సెప్టెంబర్ నాటికి రాష్ట్రాన్ని వంద శాతం అక్షరాస్యత సాధించిన రాష్ట్రంగా నిలపాలని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో మంగళవారం పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య శాఖల ఉన్నతాధికారులతో మంత్రి నారా లోకేశ్ సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా విద్యావ్యవస్థలో చేపడుతున్న సంస్కరణలు, కార్యక్రమాల పురోగతిని ఆయన సమీక్షించారు.

ఈ సమావేశంలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... 2024 నాటికి రాష్ట్ర అక్షరాస్యత శాతం కేవలం 72.6 శాతంతో దేశంలోనే అట్టడుగున ఉందని, అయితే గత ఏడాదిగా కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో కేవలం ఒక్క ఏడాదిలోనే 25 లక్షల మంది నిరక్షరాస్యులు అక్షరాస్యులుగా మారారని తెలిపారు. ఈ కృషిని కేంద్ర ప్రభుత్వం కూడా అభినందించిందని అధికారులు మంత్రి దృష్టికి తీసుకురాగా, ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల కేంద్రం విడుదల చేసిన వయోజన విద్య పరీక్షా ఫలితాల్లో రాష్ట్ర అక్షరాస్యత శాతం 10 శాతం పెరిగి 82.1 శాతానికి చేరుకుందని, ఇదే స్ఫూర్తితో 2027 సెప్టెంబర్ నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధించాలని కోరారు. ఇందుకు అనుగుణంగా 2027 మార్చి నాటికి మరో 25 లక్షల మందిని, ఆపై సెప్టెంబర్ నాటికి మిగిలిన 27 లక్షల మందిని అక్షరాస్యులుగా మార్చేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు అధికారులు వివరించారు. 11 ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలిపారు. ఈ బృహత్ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేసి, ప్రజల్లో విస్తృత చైతన్యం తీసుకురావాలని మంత్రి నారా లోకేశ్ సూచించారు.

**బడిబయట పిల్లలందరినీ బడిలో చేర్పించాలి**

పాఠశాల విద్యపై సమీక్షిస్తూ, రాష్ట్రంలో బడిబయట ఉన్న 1,64,821 మంది పిల్లలను గుర్తించి, వారందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. ఈ ఏడాది ఇప్పటికే 33 వేల మందిని పాఠశాలల్లో చేర్పించామని, మిగిలిన వారి వివరాలను 'లీప్' యాప్ ద్వారా ప్రధానోపాధ్యాయులకు పంపామని పాఠశాల విద్య డైరెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. పిల్లలను బడికి పంపేలా తల్లిదండ్రులను చైతన్యవంతం చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల హాజరు శాతం 98.97 శాతంగా ఉండటంపై సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, విద్యార్థుల హాజరు శాతాన్ని కూడా పెంచాలని సూచించారు. వరుసగా మూడు రోజులు బడికి రాని విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలకు పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వాలని, ఈ బాధ్యతను పాఠశాల యాజమాన్య కమిటీలకు అప్పగించాలని స్పష్టం చేశారు.

**ఇంటర్ విద్యలో పురోగతి**

ఈ ఏడాది ఇంటర్మీడియట్ రెండో సంవత్సరంలో మంచి ఉత్తీర్ణత సాధించామని, గత ఏడాదితో పోలిస్తే సుమారు 10 వేల అడ్మిషన్లు పెరిగాయని ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ రంజిత్ బాషా తెలిపారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం 'సంకల్ప్ అకడమిక్ సపోర్ట్ ప్రోగ్రామ్' కింద ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు రూట్ మ్యాప్ సిద్ధం చేశామన్నారు. 'తల్లికి వందనం' పథకం ద్వారా ఈ ఏడాది ఇంటర్ విద్యార్థులకు రూ.1051 కోట్లు అందించామని, మొదటి సంవత్సరం విద్యార్థులకు కూడా త్వరలో అందిస్తామని చెప్పారు. ఇంటర్ విద్యార్థులకు సంబంధించి నూరుశాతం అపార్ ఐడీ ఇంటిగ్రేషన్ పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.

**మధ్యాహ్న భోజనం నాణ్యతపై రాజీ లేదు**

మధ్యాహ్న భోజనం పథకం నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. నాణ్యతపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు 'లీప్' యాప్ ద్వారా ఎప్పటికప్పుడు ఫీడ్‌బ్యాక్ అందించాలని కోరారు. అలాగే, విద్యార్థుల్లో ఒత్తిడి లేని అభ్యసన వాతావరణాన్ని కల్పించడంపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని సూచించారు. ఉపాధ్యాయులకు ఏఐ టూల్స్‌పై శిక్షణ ఇచ్చేందుకు 'ఏఐ సమర్థ్' కార్యక్రమం చేపడుతున్నామని, ఈనెల 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 192 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తామని అధికారులు తెలిపారు.

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు స్పెషల్ టెట్ నిర్వహణ, పదో తరగతి విద్యార్థుల కోసం 'మిషన్ మార్చి-2026'పై కూడా సమావేశంలో చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా 125 కేంద్రాల్లో ఆటిజం సెంటర్లు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి శ్యామలరావు, సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. శ్రీనివాసరావు, పాఠశాల విద్య మౌలిక సదుపాయాల సంస్థ ఎండీ దీవెన్ రెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ అమలుకు లైన్ క్లియర్..

తెలంగాణలో అమలవుతున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఈ పథకాల అమలును నిలిపివేస్తూ గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన మధ్యంతర స్టే ఉత్తర్వులను ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని డివిజన్ బెంచ్ మంగళవారం రద్దు చేసింది. దీంతో ఈ పథకాల కొనసాగింపునకు మార్గం సుగమమైంది. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించి 2014 నుంచి ప్రభుత్వం జారీ చేసిన ఎనిమిది జీవోలను సవాలు చేస్తూ విజయ్ గోపాల్ అనే న్యాయవాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ప్రభుత్వం కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయకపోవడంతో, విచారణ చేపట్టిన సింగిల్ జడ్జి పథకాల అమలుపై మధ్యంతర స్టే విధించారు. సింగిల్ జడ్జి ఉత్తర్వులను సవాలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ (ఏజీ) సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపిస్తూ, ఈ పథకాలు 2014 నుంచి నిరంతరాయంగా అమలవుతున్నాయని, పిటిషనర్ లబ్ధిదారుడు కానందున ఆయనకు ఎలాంటి నష్టం వాటిల్లలేదని కోర్టుకు తెలిపారు. ఇది ప్రజాప్రయోజన వ్యాజ్యం కాదని, ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలపై దాఖలైన ఇలాంటి వ్యాజ్యాలను డివిజన్ బెంచ్ మాత్రమే విచారించాలని వాదించారు. షాదీ ముబారక్ వంటి పథకాలకు సుప్రీంకోర్టు కూడా గతంలో అనుమతినిచ్చిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అడ్వకేట్ జనరల్ వాదనలతో ఏకీభవించిన డివిజన్ బెంచ్, సింగిల్ జడ్జి ఇచ్చిన స్టే ఉత్తర్వులను ఎత్తివేస్తూ తీర్పునిచ్చింది. హైకోర్టు తాజా నిర్ణయంతో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలు రాష్ట్రవ్యాప్తంగా యథావిధిగా కొనసాగనుంది.

## పాక్ దుర్బుద్ధి.. మోదీ లేకుండా ఎస్‌సీఓ గ్రూప్ ఫొటో

షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సదస్సు సందర్భంగా పాకిస్థాన్ మరోసారి వివాదాస్పదంగా వ్యవహరించింది. కిర్గిస్థాన్‌లో జరిగిన సదస్సులో పాల్గొన్న 10 సభ్య దేశాల నాయకులు కలిసి దిగిన గ్రూప్ ఫొటోను పాక్ ప్రధాని కార్యాలయం ఎక్స్‌లో షేర్ చేసింది. అయితే ఆ ఫొటో నుంచి భారత ప్రధాని నరేంద్ర మోదీతో పాటు మరికొందరు నేతలను క్రాప్ చేసి తొలగించింది. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మాత్రం దేశాధినేతల మధ్యలో ఉన్నట్లు ఫొటోలో కనిపించారు. అంతేకాకుండా ఎస్‌సీఓ నాయకుల రౌండ్‌టేబుల్ సమావేశానికి సంబంధించిన వీడియోలోనూ మోదీ కనిపించే భాగాన్ని పాక్ ఎడిట్ చేసి తొలగించింది. మోదీ లేని ఆ వీడియోను షెహబాజ్ షరీఫ్ తన అధికారిక ఫేస్‌బుక్ ఖాతాలో షేర్ చేశారు. మరోవైపు ప్రధాని మోదీ మాత్రం సదస్సుకు హాజరైన అన్ని దేశాల అధినేతలు ఉన్న పూర్తి గ్రూప్ ఫొటోను తన అధికారిక ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. అందులో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా ఉన్నారు. దీంతో పాకిస్థాన్ తీరుపై నెటిజన్లు విమర్శలు చేస్తున్నారు. సదస్సులో ప్రధాని మోదీ పాకిస్థాన్‌పై పరోక్షంగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదాన్ని వ్యూహాత్మక సంపదగా ఉపయోగించరాదని స్పష్టం చేశారు. షెహబాజ్ షరీఫ్ సమావేశంలో ఉన్న సమయంలోనే మోదీ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

## 1,000 దాటిన మరణాలు..
## 700 మృతదేహాలు సామూహిక ఖననం

- మొదటి పేజి తరువాయి
వీరిలో 583 మంది విదేశీయులు, 83 మంది భద్రతా సిబ్బంది ఉన్నారు. ఇప్పటివరకు 12 వేల మందిని భద్రతా దళాలు రక్షించినట్లు అధికారులు వెల్లడించారు. మరోవైపు, టిబెట్‌లో 16 మంది ప్రాణాలు కోల్పోగా.. 550 మంది ఆచూకీ లభించలేదని చైనా మీడియా పేర్కొంది.

**700 మృతదేహాలు ఖననం..**

ఆయా ప్రాంతాల్లో వెలికితీసిన మృతదేహాలను దేశవ్యాప్తంగా 21 ఆసుపత్రులకు తరలిస్తున్నారు. గల్లంతైన వారి ఫొటోలు పట్టుకొని బాధిత కుటుంబాలు వైద్య కేంద్రాల వద్ద వేచిచూస్తున్నాయి. మృతదేహాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో వాటిని భద్రపరిచేందుకు ఏర్పాట్లు లేక ఇబ్బందికర పరిస్థితి నెలకొంది. అయితే, అవి గుర్తించలేని స్థితిలో ఉండటం, ఒక్కోచోట కొన్ని శరీర భాగాలు మాత్రమే లభ్యం అవుతుండడంతో అవి ఎవరివనేది నిర్ధరించడం సవాలుగా మారుతోంది. ఇప్పటివరకు వెలికితీసిన మృతదేహాల్లో 60 మాత్రమే సంబంధిత కుటుంబాలకు అందజేయగా.. దాదాపు 700 మృతదేహాల నమూనాలను భద్రపరచిన అనంతరం వాటిని సామూహికంగా ఖననం చేశారు.

**ఆరు రోజుల్లో 100 రెస్క్యూ మిషన్లు.. ఎవరీ ప్రియా అధికారి?**

**రెస్క్యూలో వేలాది మంది..**

ప్రస్తుతం నేపాల్‌లోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండగా నదుల్లో నీటి మట్టం పెరుగుతోంది. మరిన్ని వరదలు సంభవించవచ్చనే హెచ్చరికలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభావిత ప్రాంతాల్లో దాదాపు 21వేల మంది భద్రతా సిబ్బంది రెస్క్యూ ఆపరేషన్‌లో నిమగ్నమయ్యారు. హెలికాప్టర్ల సాయంతో బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించడం.. రోడ్లు, వంతెనలు కూలిపోయిన ప్రాంతాల్లోని ప్రజలకు ఆహారం సరఫరా తదితర కార్యక్రమాలు చేపట్టారు.

## 'చాలా నమ్మకంగా ఉన్నా'.. టీమిండియాలోకి రీఎంట్రీపై రుతురాజ్ గైక్వాడ్ ధీమా

- పరుగులు చేయడంపైనే దృష్టి ఉందన్న సీఎస్‌కే కెప్టెన్
- నిలకడగా రాణించి టీమిండియా అవకాశం కోసం ఎదురుచూస్తానని వెల్లడి
- రషీద్-సూర్యవంశీ పోరుపై పెద్దగా ఆలోచించలేదని వ్యాఖ్య
- ఇప్పుడు మ్యాచ్‌లు ఎక్కువగా చూడడం లేదని వెల్లడి
- దేశవాళీ సీజన్‌పై రుతురాజ్ పూర్తి ఫోకస్




**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియాలోకి తిరిగి రావడంపై భారత బ్యాటర్, చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ పూర్తి విశ్వాసంతో ఉన్నాడు. దేశవాళీ క్రికెట్‌లో పరుగులు సాధిస్తూ తన స్థానాన్ని తిరిగి సంపాదించుకోవడంపైనే దృష్టి పెట్టినట్లు చెప్పాడు. అవకాశం వచ్చినప్పుడు సత్తా చాటేందుకు సిద్ధంగా ఉంటానని తెలిపాడు. టీమిండియాలోకి పునరాగమనంపై మంగళవారం కోయంబత్తూర్‌లో ఓ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా రుతురాజ్‌ను మీడియా ప్రశ్నించింది. దీనికి స్పందిస్తూ.. "చాలా నమ్మకంగా ఉన్నా. మళ్లీ వెళ్లి పరుగులు చేయడంపైనే దృష్టి. ఇన్నాళ్లూ పరుగులు సాధిస్తూనే ఉన్నా. ఇక నిలకడగా రాణిస్తూ అవకాశం కోసం ఎదురుచూడాలి" అని చెప్పాడు.

ప్రస్తుతం జాతీయ జట్టులో చోటు కోసం దేశవాళీ క్రికెట్‌లో రుతురాజ్ తనను తాను నిరూపించుకునే ప్రయత్నం చేస్తున్నాడు. తన బ్యాటింగ్‌పై నమ్మకం ఉందని స్పష్టం చేశాడు. దేశవాళీ సీజన్ మొదలుకానున్న నేపథ్యంలో రాబోయే టోర్నీలపై దృష్టి పెట్టినట్లు తెలిపాడు. ఇదిలా ఉంటే.. ఆఫ్ఘనిస్థాన్‌తో భారత్ తలపడనున్న నేపథ్యంలో రషీద్ ఖాన్, యువ భారత బ్యాటర్ సూర్యవంశీ మధ్య ఆసక్తికర పోరు ఉంటుందా? అని రుతురాజ్‌ను అడిగారు. అయితే ఈ పోరుపై తాను పెద్దగా ఆలోచించలేదని చెప్పాడు. "మీరు మీ దేశానికి మద్దతు ఇవ్వాలని కోరుకుంటారు.. నేనూ అంతే, నా దేశానికి మద్దతివ్వాలని కోరుకుంటాను" అని అన్నాడు.

జట్టులో లేనప్పుడు తాను మ్యాచ్‌లను ఎక్కువగా చూడనని తెలిపాడు. ప్రస్తుతం తన సాధనపైనే ఎక్కువగా దృష్టి పెట్టినట్లు రుతురాజ్ తెలిపాడు. ప్రాక్టీస్‌తో పాటు దేశవాళీ టోర్నీలు కూడా ఉండటంతో టీమిండియా మ్యాచ్‌లను రోజూ చూడటం సాధ్యం కావడం లేదన్నాడు.

దులీప్ ట్రోఫీ తర్వాత ఇరానీ కప్ జరగనుంది. ఆ తర్వాత రంజీ ట్రోఫీ, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ టోర్నీలు ఉన్నాయి. ఈ టోర్నీల్లో రాణించి మరోసారి భారత జట్టులో చోటు దక్కించుకోవాలని రుతురాజ్ చూస్తున్నాడు.

# ఆఫ్ఘాన్ సిరీస్‌కు టీమిండియా ప్రకటన

### శ్రేయాస్‌కు కెప్టెన్సీ

### హార్దిక్‌కు చోటు దక్కలేదు

### వైభవ్ సూర్యవంశీకి అవకాశం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆఫ్ఘనిస్తాన్‌తో జరగనున్న మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు బీసీసీఐ భారత జట్టును ప్రకటించింది. శ్రేయాస్ అయ్యర్‌కు కెప్టెన్సీ అప్పగించగా.. హైదరాబాద్ క్రికెటర్ తిలక్ వర్మ వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. గాయం నుంచి పూర్తిగా కోలుకోకపోవడంతో స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాకు జట్టులో చోటు దక్కలేదని సమాచారం. 15 ఏళ్ల యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీకి తొలిసారి అవకాశం లభించింది. గత సిరీస్‌ల్లో పెద్దగా ఆకట్టుకోని సంజు శాంసన్‌కు మరోసారి అవకాశం ఇచ్చారు. ఇషాన్ కిషన్ కూడా జట్టులో ఉన్నాడు. శివమ్ దూబే, నితీష్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్ తదితరులు జట్టులో చోటు దక్కించుకున్నారు. భారత్-ఆఫ్ఘనిస్తాన్ మధ్య టీ20 సిరీస్ సెప్టెంబర్ 13 నుంచి ప్రారంభం కానుంది. మూడు మ్యాచ్‌లు సెప్టెంబర్ 13, 15, 17 తేదీల్లో ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరగనున్నాయి.

## నన్నే లైట్ తీసుకుంటారా.. ఇది నా స్టామినా! దులీప్ ట్రోఫీలో దుమ్ము రేపుతున్న షమీ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియా క్రికెట్ లో ఎంత టాలెంట్ ఉన్నప్పటికీ.. ఆటగాళ్లను ఎందుకు పక్కన పెడతారో ఒప్పటికీ అర్థంకాని ప్రశ్నే. ఫామ్ లో ఉన్నప్పటికీ.. ప్రూవ్ చేసుకుంటున్నప్పటికీ.. నెగ్లెక్ట్ చేయాలనుకుంటే ఎంత మొత్తుకున్నా.. ఫ్యాన్స్ నుంచి ఎంత డిమాండ్ వచ్చినా లైట్ తీసుకుంటారు. అలా బలైన ఆటగాళ్లలో షమీ ఒకరు. టీమిండియా సెలెక్టర్లు, కోచ్ లు పక్కన పెట్టినప్పటికీ.. తన టాలెంట్ ఏంటో, సత్తా ఏంటో చాటుతున్నాడు. ప్రస్తుతం దులీప్ ట్రోఫీలో ఆడుతున్న మహమ్మద్ షమీ.. తన పేస్ బౌలింగ్ తో దుమ్ము దులుపుతున్నాడు. బెంగళూరులో జరుగుతున్న సెమీఫైనల్ 1, డే3 మ్యాచ్ లో.. ఈస్ట్ జోన్ తరపున ఆడుతున్న షమీ తన అద్భుతమైన పేస్ తో సెంట్రల్ జోన్ ను కోలుకోలేని దెబ్బ కొట్టాడు. దీంతో సెంట్రల్ జోన్ 8 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిపోయింది. ఈస్ట్ జోన్ తరపున షమీ కీలకమైన రెండు వికెట్లు పడగొట్టడంతో సెంట్రల్ జోన్ పతన ప్రారంభమైంది. ఆ తర్వాత మరో పేసర్ ముకేష్ కుమార్ నాలుగు వికెట్లు తీసుకోవడంతో మ్యాచ్ పై పట్టు సాధించారు.

ఫస్ట్ ఇన్నింగ్స్ లో సెంట్రల్ జోన్ 266 రన్స్ చేసింది. లోయర్ ఆర్డర్స్ సపోర్ట్ తో రింకూ సింగ్ 60 రన్స్ తో పోరాటం చేసి స్కోర్ లో కీలక పాత్ర పోషించాడు. ఇక ఈస్ట్ జోన్ నుంచి చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ 81 బంతులలో 92 రన్స్ తో చెలరేగగా.. మరో ప్లేయర్ అభిమన్యు ఈశ్వరన్ 69 రన్స్ ఇద్దరూ కలిసి 161 రన్స్ భాగస్వామ్యం నెలకొల్పారు. దీంతో ఈస్ట్ జోన్ కూడా 266 రన్స్ చేయగలిగింది. సెంట్రల్ జోన్ నుంచి 4 వికెట్లు తీసుకుని హర్ష్? దుబే ఒక్కడే కొంత ప్రభావం చూపించాడు. ఇక సెకండ్ ఇన్నింగ్స్ లో షమీ, ముకేష్ కుమార్ దెబ్బకు 158 రన్స్ కే ఆలౌట్ అయ్యింది. దీంతో ఈస్ట్ జోన్ విజయం ఖాయం అని ఫ్యాన్స్ భావిస్తున్నారు.

# తెలుగు సినిమాకు రూ.4 కోట్లు డిమాండ్ చేసిన మ్యాడీ

మలయాళి ముద్దుగుమ్మ మమితా బైజు ఒక్కసారిగా టాప్ ఆఫ్ ది సౌత్ ఇండియన్ సినిమా ఇండస్ట్రీ అయింది. ఈమె నటిగా ఇండస్ట్రీలో అనడుగు పెట్టి దాదాపుగా పదేళ్లు అవుతుంది. అయితే గతంలో ఎప్పుడూ లేని విధంగా ఇప్పుడు వరుస సక్సెస్‌లను సొంతం చేసుకుంది. 2024లో వచ్చిన ప్రేమలు సినిమాతో తమిళ్, తెలుగు భాషల్లోనూ పాపులారిటీ సొంతం చేసుకున్న మమితా బైజు తాజాగా విశ్వనాథ్ అండ్ సన్స్ సినిమాతో స్టార్ హీరోయిన్స్ జాబితాలో చేరి పోయింది. అందంతో పాటు అభినయం కావాలంటే మమిత బైజును తమ సినిమాల్లో ఎంపిక చేసుకోవాలి అనుకునే స్థాయికి ఆమె చేరింది అంటే ఆమె నటన గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. విశ్వనాథ్ అండ్ సన్స్ సినిమాలో కొన్ని సీన్స్ లో ఏకంగా స్టార్ హీరో సూర్యను డామినేట్ చేసే విధంగా నటించింది అంటూ కొందరు రివ్యూల్లో రాసిన విషయం తెల్సిందే. అందుకే మమిత క్రేజ్ ఒక్కసారిగా పెరిగింది.





**మమిత బైజు వరుస హిట్స్...**

ఇన్నాళ్లు మలయాళ సినిమాలు మాత్రమే చేసిన మమిత బైజు గత ఏడాది కాలంగా పూర్తిగా తమిళ సినిమాలు మాత్రమే చేస్తూ వచ్చింది. ఎట్టకేలకు ఆమె ఒక మలయాళ సినిమాతోనూ వచ్చింది. 2026లో ఈమె నటించిన నాలుగు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అన్ని సినిమాల్లోనూ ఈమె పోషించిన పాత్రకు మంచి మార్కులు పడ్డాయి. సూపర్ స్టార్ విజయ్‌తో కలిసి నటించిన జన నాయగన్ ఫలితం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఒరిజినల్ వర్షన్ లో శ్రీలీల పోషించిన పాత్రలో మమిత బైజు నటించిన విషయం తెల్సిందే. శ్రీలీల కంటే చాలా బెటర్‌గా మమిత బైజు నటించిందని, యాక్షన్ సీన్స్‌లోనూ వావ్ అనిపించింది అంటూ ప్రశంసలు కురిపించారు. ఇక విశ్వనాథ్ అండ్ సన్స్ సినిమాలోని మమిత బైజు నటన, చిలిపితనం, అందం ఇలా అన్ని విషయాలు పాజిటివ్ రెస్పాన్స్ దక్కించుకున్నాయి.

**కోలీవుడ్‌లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు...**

మలయాళ సినిమాలు ఈమె తక్కువ కమిట్ కావడానికి కారణం పారితోషికం అనే వార్తలు వస్తున్నాయి. తమిళ్, తెలుగు సినిమాల పారితోషికాలతో పోల్చితే మలయాళ సినిమాల పారితోషికాలు దాదాపు సగం, అంతకంటే తక్కువగా ఉంటాయి. అందుకే మలయాళ సినిమాలు వస్తున్నప్పటికీ పారితోషికం ఇష్యూ కారణంగా నో చెబుతుంది అంటూ అక్కడి స్థానిక మీడియా మమితపై విమర్శలు చేస్తూ రాస్తున్నారు. తమిళంలో ఈమె ఒక్క సినిమాకు మొన్నటి వరకు రెండు కోట్ల వరకు వసూలు చేసినట్లు తెలుస్తోంది. ఇప్పుడు విశ్వనాథ్ అండ్ సన్స్ సినిమా విజయంతో ఆ పారితోషికం ఏకంగా రూ.3 కోట్లకు పెరిగిందని తెలుస్తోంది. తమిళ్‌లో ఈమె ఇటీవల ఒక సినిమాకు సైన్ చేసిందని, అందుకు గాను రూ.3 కోట్ల పారితోషికం ఒప్పందం జరిగిందని తమిళ మీడియా కథనాలు వచ్చాయి. మమిత ఇప్పటి వరకు తెలుగు సినిమా సైన్ చేయలేదు.

**టాలీవుడ్ మూవీలో మమిత బైజు...**

ఒక స్టార్ హీరో సినిమాలో మమిత ను హీరోయిన్‌గా నటింపజేయడం కోసం సంప్రదించారని తెలుస్తోంది. మమిత అందుకు ఓకే చెప్పిందట, కానీ పారితోషికం గా రూ.4 కోట్లు కావాలంటూ డిమాండ్ చేసిందని తెలుస్తోంది. ఇప్పటి వరకు పారితోషికం విషయంలో తుది చర్చలు జరగలేదని, మమిత కాస్త తగ్గించుకుంటే నిర్మాతలు ఆమెకు అడ్వాన్స్ ఇస్తారని ఇండస్ట్రీ వర్గాల నుంచి సమాచారం అందుతోంది. టాలీవుడ్‌లో హీరోయిన్స్ కి భారీ పారితోషికం ఇవ్వడం ఈ మధ్య కాలంలో ఎక్కువగా జరుగుతుంది. కనుక తమిళ్ లో రూ.3 కోట్లకు ఓకే చెప్పిన మమిత, తనకు ఉన్న క్రేజ్, టాలీవుడ్ లో ఉన్న ఆనవాయితీ కారణంగా రూ.4 కోట్ల పారితోషికం డిమాండ్ చేసి ఉంటుందని అంటున్నారు. టాలీవుడ్‌లో సాలిడ్ హిట్‌తో ఎంట్రీ ఇస్తే మమితకు అంతకు మించిన పారితోషికం దక్కినా ఆశ్చర్యం లేదు. ఇంతకు మమిత ఏ హీరోతో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇవ్వబోతుంది అనేది తెలియాలంటే కొన్ని రోజులు వెయిట్ చేయాల్సిందే.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com



## భగ్గుమంటున్న నిత్యవసర ధరలు..

# వంటిల్లు వెలవెల...!


**బియ్యం రూ.60, ఉల్లి రూ.70, కందిపప్పు రూ.136**

**బియ్యం నుంచి ఉల్లి దాకా - అన్నీ భగ్గుమంటున్నాయి**

**రైతు బజార్లోనూ చుక్కలు చూపిస్తున్న కూరగాయలు**

**జీతం పెరగట్లే,ధరలు మాత్రం ఆగట్లే**

**మార్కాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 1**



పొద్దున్నే లేచి కూరగాయల బుట్ట పట్టుకుని మార్కెట్ కు వెళ్లాలంటేనే మార్కాపురం జిల్లా ప్రజలు జంకుతున్నారు. ఎందుకంటే మార్కెట్లో కూరగాయలు కాదు, ధరలే కళ్ళ ముందు కనిపిస్తున్నాయి. కిలో ఉల్లి కొనాలంటే జేబు ఖాళీ అవుతోంది. పప్పు, ఉప్పు, నూనె ఏది ముట్టుకున్నా నిప్పులా కాలుతోంది. పేదోడి వంటిల్లు వెలవెలబోతోంది. గృహిణుల కళ్లలో కన్నీరు, రైతుల గుండెల్లో ఆవేదన.

**బియ్యం నుంచి నూనె దాకా అన్నీ చుక్కల్లోనే..**

జిల్లాలో సామాన్యుడు తినే రకం బియ్యం కిలో రూ.60 నుంచి రూ. 70 వరకు పలుకుతున్నాయి. పేదోడి ప్రోటీన్ అయిన కందిపప్పు కిలో రూ.125 నుంచి రూ.136 కి ఎగబాకింది. వంట నూనెల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. పామాయిల్ రూ.154, సన్ ఫ్లవర్ ఆయిల్ రూ.182, వేరుశనగ నూనె రూ.188 వరకు ఉంది. చక్కెర రూ.60 నుంచి 75 రూపాయలకు చేరగా, చింతపండు రూ.160 వరకు పలుకుతోంది. నెలసరి కిరాణాకే రూ.5 వేలు దాటిపోతోందని మహిళలు వాపోతున్నారు.

**ఉల్లి చేసే గిల్లి అంతా ఇంతా కాదు...**

గత నెలతో పోలిస్తే ఉల్లి ధరలు మళ్లీ భగ్గుమన్నాయి. మార్కాపురం, పొదిలి, గిద్దలూరు హూ ఇస్ ది బజార్లో పెద్ద ఉల్లి మండి ధర రూ.49 నుంచి 52 ఉంటే రిటైల్ లో రూ.55 నుంచి 65 కు అమ్ముతున్నారు. చిన్న ఉల్లి మండి రేటు రూ.49 నుంచి 50 ఉండగా రిటైల్ లో రూ.58 నుంచి 70 రూపాయలకు చేరింది. ఒక్క టమాటా మాత్రమే కాస్త ఉపశమనం కలిగిస్తోంది. రైతు బజార్లో రేటు రూ.20 నుంచి 25, రిటైల్ రేటు రూ.30 నుంచి 35 గా ఉంది.

**ఆకుకూర ముట్టుకోవాలంటేనే భయం...**

వంటింట్లోకి కూరగాయలు రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. ఆలుగడ్డ రిటైల్ ధర రూ.26 నుంచి 33, క్యారెట్ రూ.46 నుంచి 59, బీట్ రూట్ రూ.42 నుంచి 51 వరకు ఉంది. పచ్చి మిర్చి రూ.62 నుంచి 75, బెండకాయ రూ.42 నుంచి 51, వంకాయ రూ.39 నుంచి 46 వరకు పలుకుతోంది. క్యాబేజీ రూ.30 నుంచి 36, కాలీఫ్లవర్ రూ.35 నుంచి 43 గా ఉంది. మునగకాయ రూ.72 నుంచి 85, ఫ్రెంచ్ బీన్స్ రూ.78 నుంచి 94 వరకు ఉండగా అల్లం రూ.97 నుంచి 116, వెల్లుల్లి ఏకంగా రూ.188 నుంచి 238 వరకు పలుకుతోంది.

**రైతు బజార్ లోనూ మంటలే...**

రైతు బజార్ లో తక్కువకు వస్తాయని వెళ్తే అక్కడా ధరలు దాదాపు బయట మార్కెట్ రేట్లకే ఉన్నాయి. మరోవైపు రైతు పండించిన వరి ధాన్యానికి మాత్రం గిట్టుబాటు ధర లేక రైతులు కుంగిపోతున్నారు. మార్కాపురం, దర్శి, కంభం, యర్రగొండపాలెంలో వరి క్వింటా రూ.2300 నుంచి 2500 మాత్రమే పలుకుతోంది. అమ్మేటప్పుడు తక్కువ, కొనేటప్పుడు ఎక్కువ అనే పరిస్థితి ఇటు రైతును అటు సామాన్యుడిని ఇబ్బందులకు గురి చేస్తోంది.

**జీతాలు పెరగవు.. ధరలు ఆగవు..**

నెలకు రూ.15 నుంచి 20 వేలు సంపాదించే మధ్య తరగతి కుటుంబాలకు నిత్యవసర ధరలు నడ్డి విరుస్తున్నాయి. పిల్లలకు మంచి కూర వండిపెట్టాలంటేనే ఆలోచించాల్సిన పరిస్థితి వచ్చిందని మహిళలు కన్నీటి పర్యంతమవుతున్నారు. పప్పు, ఉల్లి లేకుండా పచ్చడితోనే రోజులు సరిపెట్టుకుంటున్నామని మార్కాపురం పట్టణానికి చెందిన ఓ గృహిణి ఆవేదన వ్యక్తం చేసింది. ప్రభుత్వం వెంటనే సబ్సిడీపై నిత్యవసరాలు అందించి ధరలను అదుపు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం

# కోరిన కోరికలు దీర్చే దేవుడు చంద్రన్న..

**అడగ్గానే మార్కాపురం జిల్లా ఇచ్చారు.**

**జిల్లా సస్యశ్యామలం కావటానికి కృష్ణమ్మను పరుగులు పెట్టించి ఈ గడ్డను పులకింపచేశారు**

**రేపు మాపుట్లో హార్టీ కల్చర్ హబ్ గా మారుస్తున్నారు**

**ఇక నియోజకవర్గాల అభివృద్ధి , సంక్షేమం సరేసరి-శాసనసభ్యులు ముత్తుముల**




**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 01**

అడిగి అడగ్గానే వరాలిచ్చే దేవుడు ఉన్నాడా లేడో తెలీదుకాని మనకు అడగ్గానే వరాలుప్రసాధించే దేవుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. వెలుగొండ ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం ఆయన గిద్దలూరు లో మాట్లాడుతూ వెలుగొండకు నిర్మాణ ఆలోచన , అందుకు రూపురేఖలు దిద్దింది తెలుగుదేశం వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు కాగా 1996 అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనని తిరిగి వెలుగొండకు పూర్తి స్థాయిలో అన్ని అనుమతులు తీసుకువచ్చింది సీబీఎన్ నే నన్నారు . తరువాత ప్రభుత్వాల సమయంలో ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగాయని కానీ ఈ రెండేళ్లలో వెలుగొండ ప్రాజెక్ట్ ను మొదటి పేజ్ పూర్తి పునాది వేశినచేత్తోనే జలహారతి ఇచ్చి టన్నేళ్ళ నుండి కృష్ణమ్మను కాలువల్లో పరవళ్లు త్రొక్కించి నలమల్ల సాగర్ కు వదిలినఘనత చంద్రబాబు నేనని నీళ్లు ఇచ్చి ఈగడ్డ గొంతుకను తడిపి అపర భగీరదుడు అయ్యాడని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటమేరకు మనం కోరిన మార్కాపురం జిల్లాను మనకు ప్రసాధించారని, ఈరెండు పశ్చిమప్రాంత వాసుల చిరకాల వాంఛలే , మన కలలను పండించారని అన్నారు, కాకుండా నూతనంగా ఏర్పడ్డ మార్కాపురం జిల్లా కు మరిన్ని నిధులిచ్చి ఆదుకున్న ఘనత సీబీఎన్ దే గదా !! విజన్ కలిగిన నాయకుడు కావటంతో ఈజిల్లాను హార్టికల్చర్ హబ్ గాచేసి ఈప్రాంతంలో పండ్ల తోటల పెంపకానికి అనువుగా హితోధికంగా ప్రభుత్వసహాయ సహకారాలు అందించే దిశగా కృషిచేస్తున్నారని అదే చంద్రన్న లక్ష్యం అన్నారు. విభజిత ఏ పి 1947 కు నెంబర్ వన్ గా తీర్చిదిద్దే ఒక విజన్తో పనిచేస్తూ తను నిద్రపోక మమ్మల్ని , అధికార యంత్రాలంగాన్ని నిద్ర పోనియటం లేదన్నారు , రాష్ట్ర అభివృద్దే ప్రధాన లక్ష్యమన్నారు. ఇకాగిద్దలూరు నియోజకవర్గానికి వస్తే ఎన్నో అభివృద్ధి పనులకు వేలకోట్ల నిధులిచ్చి అభివృద్ధి బాటపట్టించారన్నారకోద్ధి రోజుల్లోనే రాచర్ల రైల్వే గేటు పై ఫ్లైఓవర్ వంతెన నిర్మాణము, సగిలేరు నదికి రిటైనింగ్ వాల్ నిర్మాణం చేసుకోబోతున్నామన్నారు, ఇటీవలనే కె ఎస్ పల్లిలో సంజీవని వైద్యశాల, , బిసి బాలుర గురుకుల పాఠశాల, ఎలక్ట్రిక్ డివిజనల్ కార్యాలయఏర్పాటు గిద్దలూరు ఏరియా వైద్యశాల భవన అభివృద్ధి కి నిధులు మంజూరు చేయించమని తెలిపారు ఇక సీసీ రోడ్లు , బీటీ రోడ్లు నిర్మాణాలు ఎన్నో చేశామన్నారు. కాకుండా ఆయుష్ వైద్యశాల ఏర్పాటు చేయబోతున్నామన్నారు.పలు విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణాలు జరిగాయని ఇవన్నీ సీబీఎన్ సహకారమే నన్నారు. ఇంకా మనకు ఎన్నో కలలు ఉన్నాయని వాటిని నెరవేర్చుకోవాల్సి ఉందని అందుకు కూటమి ప్రభుత్వ సాకారం లభిస్తుందని ఆశాభావం అశోక్ రెడ్డి వ్యక్తంచేశారు.

# పార్టీలకతీతంగా అభివృద్ధి, సంక్షేమం

**-మాచవరంలో రెండేళ్లలో రూ.17.35 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు**

**-ఓట్లు వేయకపోయినా అభివృద్ధి చేసి చూపిస్తా -ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 1:**

కూటమి ప్రభుత్వం పార్టీలకతీతంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం కందుకూరు మండలం మాచవరం గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ, 'రెండేళ్ల నమ్మకం--అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ శివారులోని ఎస్టీ కాలనీ, కొండదగ్గర ఎస్టీ, బీసీ కాలనీల్లోని వృద్ధులు, దివ్యాంగుల ఇళ్లకు స్వయంగా వెళ్లిన ఎమ్మెల్యే వారికి పింఛన్లు అందజేశారు. అనంతరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో రాష్ట్రంతో పాటు కందుకూరు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.

**మాచవరం పంచాయతీకి రూ.17.35 కోట్ల ప్రయోజనం....**

మాచవరం పంచాయతీ పరిధిలో గత రెండేళ్లలో రూ.17.35 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గ్రామంలో ప్రతి నెలా 845 మంది లబ్ధిదారులకు రూ.34 లక్షల మేర పింఛన్లు అందిస్తున్నామని చెప్పారు. అలాగే 143 మహిళా పొదుపు సంఘాలకు రూ.10.47 కోట్ల రుణాలు అందించామని, ఉపాధి హామీ పథకం ద్వారా రూ.1.40 కోట్లను కూలీల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా 501 మంది తల్లుల ఖాతాల్లో రూ.1.50 కోట్లు, దీపం పథకం ద్వారా రూ.52.19 లక్షలు, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 880 మంది రైతులకు రూ.2.37 కోట్లు అందించామని వివరించారు. ఆటో డ్రైవర్ సేవలో పథకం ద్వారా ఆరుగురికి రూ.9 లక్షలు అందించామని, గత ఏడాది రూ.10.30 లక్షలతో ఐదు గోకులం షెడ్లు నిర్మించామని, ఈ ఏడాది మరో నాలుగు షెడ్లు మంజూరయ్యాయని తెలిపారు.

**పేదలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం..**

మాచవరం గ్రామంలో పార్టీలకతీతంగా 21 మంది పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ.16.66 లక్షల ఆర్థిక సహాయం అందించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామంలో రూ.10 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించామని, తాగునీటి వసతుల కోసం రూ.6 లక్షలకు పైగా ఖర్చు చేశామని తెలిపారు.

సాగునీటి సౌకర్యాల మెరుగుదలకు చెరువుకు వచ్చే కాలువల మరమ్మతులు, పంట కాలువలు, పాటి కాలువ అభివృద్ధి కోసం రూ.14.50 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు.

**భయం వదిలి నేరుగా నా వద్దకు రండి...**

రాజకీయాల్లో మార్పును గ్రామస్తులు ఆహ్వానించాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు కోరారు. "భయం వదిలి బయటకు రండి. ఏ సమస్య ఉన్నా నేరుగా నా దగ్గరకు రావచ్చు. పనిచేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను. నాకు ఓట్లు వేయకపోయినా అభివృద్ధి చేసి చూపిస్తా అని ఆయన స్పష్టం చేశారు.రాబోయే రోజుల్లో మాచవరం గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, త్వరలో ఎస్సీ కాలనీవాసులకు పట్టాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యమైందని, చిన్నచిన్న అభివృద్ధి పనులకు సైతం నిధులు అందుబాటులో ఉండేవి కావని ఎమ్మెల్యే విమర్శించారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

**ఘన స్వాగతం...**

మాచవరం గ్రామ పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. పలు కాలనీల ప్రజలు పూలు, తప్పెట్లతో ఆయనను ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి గొంది నరసింగరావు, స్థానిక నాయకులు సూరం చిరంజీవిరెడ్డి, సాదినేని మాల్యాద్రి, రావూరి మహేంద్ర, ఇనకల్లు సుబ్రహ్మణ్యం, అనంత రాగయ్య, శేషయ్య, పరుచూరి మాధవ, బీరం వాసు, లక్ష్మీనారాయణ, తన్నీరు అయ్యలు, చొప్పర మోహన్, ఎండ్లూరి శరత్ తదితరులు, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.





## వాన జాడలేక వెలవెలబోతున్న

# పంట పొలాలు

**వరుణుడి కరుణ కోసం రైతుల నిరీక్షణ**

**వర్షాభావంతో తగ్గుతున్న భూగర్భ జలాలు**

**సాగుపై సందిగ్ధంలో రైతులు**


**సి.ఎస్.పురం,పెన్ పవర్ సెప్టెంబర్ 1**

మండలంలో వర్షాభావ పరిస్థితులు రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. వర్షా కాలం వచ్చి నెలలు గడుస్తున్నా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో అన్నదాతలు ఆకాశం వైపు ఆశగా చూస్తున్నారు. అప్పుడప్పుడు కురుస్తున్న చిన్నచిన్న జల్లులు తప్ప చెప్పుకోదగ్గ వర్షపాతం లేకపోవడంతో సాగు పనులు ముందుకు సాగడం లేదు.ఇటీవల కొన్ని గ్రామాల్లో కొద్దిపాటి వర్షం కురవడంతో రైతులు ఎంతో ఆశతో పొలాల బాట పట్టారు. వెంటనే ట్రాక్టర్లతో దుక్కులు దున్నించి భూములను చదును చేసి విత్తనాలు వేసేందుకు సిద్ధం చేసుకున్నారు. అయితే ఆ తర్వాత వరుణుడు ముఖం చాటేయడంతో రైతుల ఆశలు మళ్లీ ఆవిరవుతున్నాయి. వర్షం కురిస్తేనే సాగు పనులు ఊపందుకునే పరిస్థితి నెలకొంది.నైరుతి రుతుపవనాలు చురుగ్గా మారి విస్తారంగా వర్షాలు కురిపిస్తాయని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. సకాలంలో వర్షాలు కురిస్తే పంటల సాగుకు అనుకూల పరిస్థితులు ఏర్పడతాయని చెబుతున్నారు. ఇప్పటికే పొలాలను సిద్ధం చేసుకున్న రైతులు మరోసారి వర్షం కోసం ఎదురుచూస్తున్నారు.వర్షాభావ ప్రభావం పశు పోషకులపైనా పడుతోంది. పొలాలు, బీడు భూముల్లో పచ్చిక గడ్డి పెరగకపోవడంతో పశువులను మేపుకొనుటకు ఇబ్బందులు పడుతున్నామని పశు పోషకులు ఆందోళన చెందుతున్నారు కొన్ని గ్రామాలలో ఇప్పటికే బోర్లలో నీటిమట్టాలు తగ్గుముఖం పట్టడంతో బోర్లపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతుల్లో ఆందోళన చెందుతున్నారు ఇప్పటికే భూగర్భ జలాలు తగ్గుతుండగా వర్షాలు మరింత ఆలస్యం అయితే సాగునీటి సమస్య ఉంటుందని రైతులు చెబుతున్నారు వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులు ఎలినీనో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉందన్న సమాచారంతో రైతుల్లో మరింత నిరాశ నెలకొంది ప్రకృతి పరిస్థితులు అనుకూలించి సమృద్ధిగా వర్షాలు కురవాలని పలు గ్రామాలలో రైతులు దేవస్థానాలలో పూజలు నిర్వహిస్తున్నారు.

# ముత్తరాసు పల్లి లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

## ముత్తుముల అశోక్ రెడ్డి కి ఘనస్వాగతం పలికిన కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ తదితర నేతలు,కార్యకర్తలు.





**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 1**

కొమరోలు మండలం తాటిచెర్ల పంచాయతీలోని ముత్తరాసుపల్లి గ్రామంలో మంగళవారం గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సెప్టెంబర్ మాసానికి సంబంధించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ముత్తరాసుపల్లి గ్రామానికి చేరుకున్న శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, కొమరోలు సహకార సంఘం చైర్ పర్సన్ ముత్తుముల సంజీవరెడ్డి తదితర నేతలకు కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో గ్రామ వెలుపల మేళ తాళాలతో బాణసంచా కాల్పులతో ఘన స్వాగతం పలికి, శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఆ సందర్భంగా తరలివచ్చిన కార్యకర్తలతో శాసనసభ్యులు అశోక్ రెడ్డి కరచాలనం చేస్తూ పేరుపేరునా వారిని పలకరించి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో పర్యటించిన శాసనసభ్యులు అశోక్ రెడ్డి ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు.ఆ సందర్భంగా ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి చేస్తున్న కృషిని ప్రజలకు వివరించారు. ఆ కార్యక్రమంలో గిద్దలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి,డైరెక్టర్లు షేక్ హసీనా,బిజ్జాల తిరుమలరెడ్డి, గజ్జలకొండ నారాయణ, క్లస్టర్ కోఆర్డినేటర్ పందన బోయిన భూపాల్,,కొమరోలు మాజీ వార్డ్ మెంబర్ షేక్ సుభాని తదితర నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గద్దె అమర్నాథ్ ను కలిసిన ఈఓ గిరిరాజు నరసింహబాబు



**సి ఎస్ పురం,పెన్ పవర్ సెప్టెంబర్ 1**

జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన గద్దె అమర్నాథ్ ను మంగళవారం నారాయణస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అమర్నాథ్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెలిగొండతో 30 ఏళ్ల కల సాకారం

## రూ.175 కోట్లతో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ

## అర్హులందరికీ న్యాయం చేస్తాం

## కలెక్టర్ విజయ సునీత




**మార్కాపురం పెన్ పవర్ సెప్టెంబర్ 1**

మార్కాపురం ప్రాంత ప్రజల 30 ఏళ్ల కల అయిన వెలిగొండ ప్రాజెక్టు (నల్లమల సాగర్) జలాలు అందుబాటులోకి రావడం చారిత్రాత్మక ఘట్టమని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.ముఖ్యమంత్రి చేతుల మీదుగా కృష్ణా జలాలను నల్లమల సాగర్‌కు విడుదల చేయడంతో దశాబ్దాల కల నెరవేరిందన్నారు. 1996లో రూపుదిద్దుకున్న ప్రాజెక్టు 30 ఏళ్ల తర్వాత పూర్తి కావడం శుభపరిణామని అన్నారు. శ్రీశైలం వద్ద నుంచి 43.50 టీఎంసీల కృష్ణా జలాలను 18 కి.మీ జంట సొరంగాలు, 21 కి.మీ ఫీడర్ కాలువ ద్వారా తరలిస్తున్నామని, నల్లమల సాగర్ సామర్థ్యం 53.85 టీఎంసీలని తెలిపారు. దీని ద్వారా 4 జిల్లాల్లో 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, 23 లక్షల మందికి తాగునీరు అందుతుందన్నారు.11 ముంపు గ్రామాల నుంచి 7,321 కుటుంబాలను 7 ఆర్ అండ్ ఆర్ కాలనీలకు తరలిస్తున్నామని, ఇప్పటికే 6,200 కుటుంబాలకు పరిహారం బ్యాంక్ ఖాతాల్లో జమ చేశామన్నారు. అదనపు అర్హులకు రూ.165 కోట్లతో జీవో విడుదల చేశామని, మేజర్ కుమారులు/కుమార్తెలకు రూ.2 లక్షల చొప్పున ఇస్తామన్నారు. నిత్యావసర కిట్లు, గృహప్రవేశ కిట్లు, పశుగ్రాసంతో కలిపి రూ.175 కోట్ల ప్యాకేజీ అమలు చేస్తున్నామని, పట్టాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

# ప్రాణరక్షణే ధ్యేయంగా కలిసి పని చేద్దాం

## - సేవ్ లైఫ్ ఫౌండేషన్ ప్రతినిధులతో కలెక్టర్ రాజాబాబు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు సెప్టెంబర్ 01**

రోడ్డు ప్రమాదాల నివారణ, బాధితుల ప్రాణరక్షణే ధ్యేయంగా కలిసి పని చేద్దామని ' సేవ్ లైఫ్ ఫౌండేషన్ ' ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. మంగళవారం ఆ సంస్థ ప్రతినిధులతో జరిగిన వీడియో కాన్ఫరెన్సులో ఆయన మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు తన నేతృత్వంలో ఎస్పీ, డిటిసి, డిఎంహెచ్వో, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ప్రతినిధులు, ఇతర అధికారులతో కూడిన 'రహదారి భద్రత కమిటీ ' తీసుకుంటున్న చర్యలను, ఫలితంగా వచ్చిన మార్పులను ఈ సందర్భంగా ఆయన వివరించారు. పరిస్థితిని మరింత మెరుగు పరిచేందుకు కలిసివచ్చే సంస్థలతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. దీనిపై సేవ్ లైఫ్ ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తమ సంస్థ సాంకేతిక సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. ' జీరో ఫెటాలిటీ డిస్ట్రిక్ట్ (జెడ్.ఎఫ్.డి )' లక్ష్యంగా తాము పని చేస్తున్నట్లు వివరించారు. ఈ క్రమంలో ప్రకాశం జిల్లా అధికార యంత్రాంగంతో కూడా పనిచేసేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలిపారు. జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను అభినందిస్తూ, భవిష్యత్తులో ఎలాంటి సహకారం కావాలన్నా అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సమావేశంలో డిటిసి సుశీల, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అయ్యలూరివారిపల్లెలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

## గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందించిన డాక్టర్ మల్లికార్జున రెడ్డి

## అభినందించిన సమ్మన రమణయ్య, సమ్మన తిరుపతి





**సి ఎస్ పురం,పెన్ పవర్ సెప్టెంబర్ 1**

మండలంలోని అయ్యలూరివారిపల్లి గ్రామంలో లక్ష్మీ గణపతి దేవస్థానం సమీపంలో గల మెయిన్ రోడ్డులో మంగళవారం రమణమ్మ మెమోరియల్ మల్లికార్జున రెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పామూరు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు సమ్మన రమణయ్య, సమ్మన తిరుపతి, గ్రామస్తుల సహకారంతో నిర్వహించిన ఈ శిబిరానికి గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది.శిబిరంలో ఎముకలు, కీళ్ల సమస్యలు, బీపీ, షుగర్ తో పాటు వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సుమారు 200 మందికి డాక్టర్ మల్లికార్జున రెడ్డి వైద్య పరీక్షలు నిర్వహించారు. రోగులకు అవసరమైన వైద్య సలహాలు అందించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా తమ గ్రామంలోనే వైద్య పరీక్షలు చేయించుకునే అవకాశం కల్పించడంతో పలువురు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రమణమ్మ మెమోరియల్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు వివిధ ప్రాంతాల్లో 42 ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించినట్లు చెప్పారు.ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు వ్యాధులను తొలిదశలోనే గుర్తించి తగిన వైద్య చికిత్స అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. దీర్ఘకాలిక సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు గ్రామీణ ప్రజలకు మరింత చేరువ చేయడానికి ఉచిత వైద్య శిబిరాలను కొనసాగించుటకు తమ వంతు కృషి చేస్తానని అన్నారు ఈ సందర్భంగా డాక్టర్ మల్లికార్జున రెడ్డిని అభినందించారు అనంతరం శాలువా తో ఘనంగా సన్మానించి అభినందించారు ఈ కార్యక్రమంలో సమ్మన్న రమణయ్య, సమ్మన తిరుపతి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ విజయవంతానికి సహకరించాలి

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌చార్జి కార్యదర్శి సిహెచ్. వి.రామకృష్ణ

**మునిసిపల్ కార్పొరేషన్ ఒంగోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 01**

జాతీయ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులను పరిష్కరించేందుకు న్యాయవాదులు, చిట్‌ఫండ్ సంస్థల ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి సహకరించాలని అడిషనల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌చార్జి కార్యదర్శి సిహెచ్. వి.రామకృష్ణ పిలుపునిచ్చారు. ఒంగోలు పట్టణంలోని జిల్లా న్యాయస్థానం ఆవరణలో గల బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ 12వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో రాజీకి అవకాశం ఉన్న కేసులను గుర్తించి, ఇరుపక్షాల అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని న్యాయవాదులకు సూచించారు. అనంతరం న్యాయమూర్తి కార్యాలయంలో చిట్‌ఫండ్ సంస్థల ప్రతినిధులు, న్యాయవాదులతో సమావేశమై లోక్ అదాలత్ ద్వారా వివాదాలను సులభతరంగా, తక్కువ ఖర్చుతో, త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం ఉందని వివరించారు. ఈ సమావేశంలో సీనియర్ న్యాయవాదులు పంగులూరు గోవిందయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చావలి రమేష్ బాబు, వైస్ ప్రెసిడెంట్ రవికుమార్, ఇతర కార్యవర్గం సభ్యులు, న్యాయవాదులు సుకన్య పాల్గొన్నారు.



# ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం.. నీళ్లు విడుదల చేశాం

## చంద్రబాబు ఈ ప్రాంత ప్రజల పాలిట దైవం

## నిర్వాసితులు త్యాగధనులు -ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి




**మార్కాపురం పెన్ పవర్ సెప్టెంబర్ 1**

ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి వెలిగొండ ప్రాజెక్టు నుండి నీళ్లు విడుదల చేశామని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆనందంగా తెలిపారు. మంగళవారం స్థానిక జవహర్ నగర్ లోని టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు వెలిగొండ ప్రాజెక్టు పూర్తి, మార్కాపురం జిల్లా సాధన వంటి హామీలు ఇచ్చామని, అందులో భాగంగా వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ప్రాంత ప్రజల పాలిట దైవం అయ్యారని అన్నారు. సోమవారం జరిగిన ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి వేలాదిమంది ప్రజలు తరలివచ్చి ఆ చారిత్రాత్మక దృశ్యాన్ని కళ్లారా తిలకించి ఆనంద భాష్పాలు రాల్చడం తాను స్వయంగా చూశానని, ఆ ఆనందం మాటల్లో చెప్పలేనిదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 23 లక్షల మందికి తాగునీరు అందించే ఈ బృహత్తర ప్రాజెక్టు కోసం ఏడు గ్రామాల ప్రజలు తమ గ్రామాలు ఖాళీ చేసి త్యాగం చేశారని, ఆ త్యాగధనులు 23 లక్షల మంది గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతారన్నారు. వారి త్యాగాలు వెలకట్టలేనివని, దేవుళ్లను పూజించినట్లుగానే నిర్వాసితులను కూడా ప్రతిరోజూ గుర్తు తెచ్చుకోవాలని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు నీటి విడుదలతో ఈ ప్రాంత రూపురేఖలు త్వరలోనే పూర్తిగా మారనున్నాయని, మార్కాపురం అభివృద్ధిలో ఇది ఒక మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే కందుల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే చర్యలు

## - ఎస్సై బండ్ల భార్గవ్





**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 1**

ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని కందుకూరు పట్టణ ఎస్ఐ బండ్ల భార్గవ్ అన్నారు. వాహనాలు రోడ్డు కట్టదుద్దంగా పార్కింగ్ చేసి ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్న వాహనాలపై ఈరోజు సాయంత్రం చలానాలు విధించారు. అదేవిధంగా షాపుల యజమానులు కూడా తమ షాపు ముందు పార్కింగ్ చేసే వాహనాలు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూసుకోవాలని షాపులో యజమానులకు తెలిపారు. కందుకూరు పట్టణంలో ప్రతి ఒక్కరూ సహకరించి ట్రాఫిక్కు ఇబ్బంది కలగకుండా సహకరించాలని ఎస్సై భార్గవ్ తెలిపారు.

# సిపిఎస్ రద్దు ర్యాలీలో పాల్గొన్న ఏపీటీఎఫ్ నాయకులు




**సి ఎస్ పురం,పెన్ పవర్ సెప్టెంబర్ 1**

ఉద్యోగ, ఉపాధ్యాయుల దీర్ఘకాలిక డిమాండ్ అయిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్)ను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపిఎస్)ను పునరుద్ధరించాలని కోరుతూ మంగళవారం విజయవాడలో భారీ ర్యాలీ మరియు ధర్నా కార్యక్రమం నకు మద్దతు తెలుపుతూ మండలంలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొని సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలంటూ ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు. ఉద్యోగుల సామాజిక భద్రతకు భరోసా కల్పించే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు భారీ ఉద్యమ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా ఏపీటీఎఫ్ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, సిపిఎస్ జిల్లా నాయకులు కె చెన్నయ్య, ఏపీటీఎఫ్ నాయకులు షేక్ హమ్మద్, ఖాజా రహంతుల్లా తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సీపీఎస్ ఉద్యోగులు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని నాయకులు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ ఐక్యతను చాటారు. సీపీఎస్ రద్దు సాధించే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు.

# ముత్తరాసుపల్లెలో సీసీ రోడ్డుకు ప్రారంభోత్సవం చేసిన శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి

**శాసనసభ్యుల అశోక్ రెడ్డి, తదితర నేతలకు ఘన స్వాగతం పలికిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, తదితర నేతలు,కార్యకర్తలు.**

**అశోక్ రెడ్డి కి శ్రీశైలం మల్లికార్జున స్వామి చిత్రపటాన్ని బహుకరించిన బోనేని దంపతులు.**





**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 1.**

కొమరోలు మండలం తాటిచెర్ల పంచాయతీలోని ముత్తురాసుపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డుకు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మంగళవారం ప్రారంభోత్సవం చేశారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని ముత్తురాసు పల్లె గ్రామానికి చేరుకున్న శాసనసభ్యులు అశోక్ రెడ్డి, కొమరోలు సహకార సంఘం చైర్ పర్సన్ ముత్తుముల సంజీవరెడ్డి తదితర నేతలకు మండల దేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో మేళ తాళాలతో, బాణసంచా కాలకులతో ఘనస్వాగతం పలికి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఆ సందర్భంగా తరలివచ్చిన తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు సాధారణ ప్రజలతో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కరచలనం చేస్తూ వారిని పేరుపేరునా పలకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. దీనితో ప్రజలు హర్షం వ్యక్తం చేసి పులకించిపోయారు. అనంతరం శాసనసభ్యులు అశోక రెడ్డి గ్రామంలో పర్యటించి ఆ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిమెంట్ రోడ్డుకు ప్రారంభోత్సవం చేశారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తున్నదని, ఒకవైపు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూనే మరోవైపు రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు కు ప్రారంభోత్సవం చేసి జాతికి అంకితం చేయటం చారిత్రాత్మకమని, 30 సంవత్సరాల రైతుల ప్రజల ఆకాంక్షను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాకారం చేసి రైతు పక్షపాతిగా పేరు ప్రఖ్యాతులు పొందారని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అన్నింటిని దశలవారీగా అమలు చేస్తూ ప్రజలకు మెరుగైన ప్రజా రంజక పాలన అందిస్తున్నారని, ఇలాంటి సుదీర్ఘ అనుభవం,రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం పట్ల పూర్తి అవగాహన ఉన్న ముఖ్యమంత్రి మనకు లభించడం ఈ రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టంగా ఆయన అభివర్ణించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ, రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావటం గిద్దలూరు నియోజకవర్గానికి ముత్తుముల అశోక్ రెడ్డి శాసనసభ్యులు కావడం మన అందరి అదృష్టంగా ఆయన పేర్కొన్నారు. శాసనసభ్యులుగా గెలిచిన మొదటి రోజు నుంచే నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయించి వాటిని రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారుల సహకారంతో అమలు చేస్తున్న శాసనసభ్యులు అశోక రెడ్డిని గిద్దలూరు నియోజకవర్గ ప్రజలు ఎన్నటికీ మరిచిపోలేరని అన్నారు. ఆ సందర్భంగా గిద్దలూరు శాసనసభ్యులు అశోక రెడ్డిని, కొమరోలు సహకార సంఘం చైర్ పర్సన్ ముత్తుముల సంజీవరెడ్డిని బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, ఆయన సతీమణి బోనేని రమణమ్మ శాలువా పూలమాలతో సన్మానించి శ్రీశైల మల్లికార్జున స్వామి చిత్రపటాన్ని బహుకరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఆ కార్యక్రమంలో గిద్దలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, డైరెక్టర్లు షేక్ హసీనా, బిజ్జాల తిరుమలరెడ్డి,గజ్జలకొండ నారాయణ, క్లస్టర్ కోఆర్డినేటర్ స్పందన బోయిన భూపాల్, కొమరోలు మాజీ వార్డ్ మెంబర్ షేక్ సుభాని, పలువురు తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు. శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పర్యటన సందర్భంగా కొమరోలు నూతన ఎస్సై కె. నాగేంద్ర రావు తన సిబ్బందితో పర్యవేక్షించారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో చెరుకుపల్లి



**సి ఎస్ పురం,పెన్ పవర్ సెప్టెంబర్ 1**

కనిగిరి శాసనసభ్యులు ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి శిఖామణి సమక్షంలో లబ్ధిదారులకు స్వయంగా పింఛన్ నగదును అందజేశారు. లబ్ధిదారులను కలిసి మమేకమై పింఛన్ పంపిణీతో పాటు సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అర్హులైన ప్రతి లబ్ధిదారుని సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నియోజకవర్గ అభివృద్ధితో ప్రజల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని కొనియాడారు. ఎమ్మెల్యే ఉగ్ర నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందజేయడం పట్ల గ్రామస్తులు, లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ బాషా, షేక్ ఖాజావలి, ఫీల్డ్ అసిస్టెంట్ చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ చేసిన ముత్తుముల సంజీవరెడ్డి






**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబరు 1**

కొమరోలు పట్టణంలో కొమరోలు సహకార సంఘం చైర్ పర్సన్ ముత్తుముల సంజీవరెడ్డి మంగళవారం సెప్టెంబర్ మాసానికి సంబంధించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పెన్షన్ దారులకు పంపిణీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సూచనల మేరకు తెలుగుదేశం పార్టీ నేతలు స్వర్ణ గ్రామ సిబ్బందితో కలిసి మంగళవారం ఉదయం 7 గంటల నుంచి ఇంటింటికి తిరిగి సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. అందులో భాగంగా కొమరోలు సహకార సంఘం చైర్పర్సన్ ముత్తుముల సంజీవరెడ్డి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో కలిసి కొమరోలు పట్టణంలో పర్యటించి ఇంటింటికి వెళ్లి పెన్షన్ దారులకు సామాజిక పెన్షన్ లను పంపిణీ చేశారు. ఆ సందర్భంగా ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి చేస్తున్న కృషిని, గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి చేస్తున్న కృషి, సేవలను ప్రజలకు వివరించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి పార్టీల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఆ కార్యక్రమంలో కొమరోలు ఒకటి వీఆర్వో ఎం పాండు, వెల్ఫేర్ అసిస్టెంట్ శిరీష,కొమరోలు మాజీ వార్డ్ మెంబర్ షేక్ సుభాని,తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కరీముల్లా,బిన్ని భాష, ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

# నేటి వైయస్సార్ వర్ధంతిని జయప్రదం చేయండి


**ఉలవపాడు, పెన్ పవర్, సెప్టెంబర్ 01**

మండల కేంద్రమైన ఉలవపాడులో నేడు అనగా 2వ తేదీ బుధవారం జరుగు వైయస్సార్ 17వ వర్ధంతిని జయప్రదం చేయాలని మండల వైసీపీపార్టీ అధ్యక్షులు నన్నం పోతురాజు మంగళవారం తెలిపారు. ఉదయం 9:30 గంటలకు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉలవపాడులోని వైయస్సార్ విగ్రహంనకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించటం జరుగు తుందన్నారు. తదనంతరం అల్పాహారం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. కావున మండల పరిధిలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని మండల అధ్యక్షులు నన్నం పోతురాజు కోరారు.



# ముమ్మరంగా సాగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం





**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 1**

కొమరోలు మండలంలో ని అన్ని స్వర్ణ గ్రామాల పరిధిలో మంగళవారం సెప్టెంబర్ మాసానికి సంబంధించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల కార్యక్రమం ముమ్మరంగా సాగింది. స్వర్ణ గ్రామ కార్యాలయాలకు సంబంధించిన సిబ్బంది ఇంటింటికి తిరిగి సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. కాగా, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సూచనలతో ఆయా గ్రామాలలోని తెలుగుదేశం పార్టీ నేతలు, స్వర్ణ గ్రామ సిబ్బందితో కలిసి మంగళవారం ఉదయం ఏడు గంటల నుంచి ఇంటింటికి తిరిగి పెన్షన్ దారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. ఆ సందర్భంగా కూటమి పార్టీల నేతలు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి, గిద్దలూరు శాసనసభ్యులు నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషి సేవలను ప్రజలకు వివరించారు. చింతలపల్లి పంచాయతీలో ఆ పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు,మలికేపల్లి గ్రామానికి చెందిన సారే ఎల్లారు నాయుడు స్వర్ణ గ్రామ సిబ్బంది తమ పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. కొమరోలు పట్టణంలో కొమరోలు స్వర్ణ గ్రామం కార్యదర్శి ఓ ఆర్ జనార్ధన్ రెడ్డి తమ పరిధిలోని పెన్షన్ దారులకు పెన్షన్లు పంపిణీ చేశారు.

# 2 న స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమాలను విజయవంతం చేయుటకు తరలి రావాలి.

**మండలంలోని వైసీపీ శ్రేణులకు మండల వైసీపీ నేతలు పిలుపు.**

**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 1**



ఉమ్మడి తెలుగు రాష్ట్రాల రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి మహానేత స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకొని ఈనెల రెండవ తేదీ బుధవారం ఉదయం 9:30 గంటలకు కొమరోలు లోని వైసీపీ కార్యాలయంలో జరిగే వర్ధంతి కార్యక్రమాలకు మండలంలోని వైసీపీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి, వైయస్సార్ కు నివాళులర్పించి, వర్ధంతి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు, మండల వైసీపీ కన్వీనర్ మేరీగ రవికుమార్,, మండల వైసీపీ సీనియర్ నాయకులు నాదెళ్ళ వెంగయ్య చౌదరి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి, వైసిపి జిల్లా ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి చెదుళ్ళ వెంకటరమణారెడ్డి, గిద్దలూరు నియోజకవర్గం వైసీపీ ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్ల విభాగం అధ్యక్షులు బంగారు విశ్వరూపం, ఎంపీటీసీలు ఎస్ ఎం సుభాని, ఎన్ తిరుపతి రాజు, జాజం వెంకటరమణ, సారే సుజాత, జిల్లా వైసీపీ బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి సారే జనార్దన్ నాయుడు తదితరులు పిలుపునిచ్చారు. కొమరోలు లోని వైసీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైసీపీ నేతలు మాట్లాడుతూ, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి చేసిన కృషి మరువరానిదని అన్నారు. ఆయన ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేయించుకుని ఉన్నాయని, విద్య వైద్య రంగలతో పాటు వ్యవసాయ రంగానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని వారు పేర్కొన్నారు. అందువల్ల ప్రజలు నేటికి కూడా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిని మరువలేకపోతున్నారని, ముఖ్యంగా వెలుగొండ ప్రాజెక్ట్ అమలుకు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తో పాటు ఆయన తనయుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన కృషి మరువరానిదని వారు పేర్కొన్నారు. దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమాలను ఈ నెల రెండవ తేదీ బుధవారం కొమరోలు లోని వైసీపీ కార్యాలయంలో నిర్వహించేందుకు ఏర్పాటు చేశామని,కావున మండలంలోని వైసీపీ నేతలు,కార్యకర్తలు, అభిమానులు వైసీపీ ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాలను విజయవంతం చేయాలని వాడుకోరారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన రామచంద్రారెడ్డి మృతి.

**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 1**



కొమరోలు మండలం రాజుపాలెం సమీపంలో సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కామూరి రామచంద్రారెడ్డి మృతి చెందినట్లుగా ఆయన బంధువులు తెలిపారు. కొమరోలు మండలం బాదినేని పల్లె గ్రామానికి చెందిన కామూరి రామచంద్రారెడ్డి సోమవారం తన మోటార్ బైక్ పై గిద్దలూరు వెళ్లి పనులు ముగించుకొని తిరిగి స్వగ్రామానికి వస్తుండగా మార్గమధ్యలోని రాజుపాలెం సమీపంలో మోటార్ బైక్ అదుపుతప్పి బోల్తా పడింది. ఆ ప్రమాదంలో కామూరి రామచంద్రారెడ్డి తీవ్రంగా గాయపడగా,108 వాహనంలో ఆయనను గిద్దలూరు ఆస్పత్రి కి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నంద్యాల ఆసుపత్రి కి తరలిస్తుండగా మార్గమధ్యంలో రామచంద్రారెడ్డి ఆరోగ్యం విషమించి మృతి చెందినట్లుగా ఆయన బంధువులు జరిపారు. దీనితో బాగినేనిపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# నేడు ఆరు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత

**ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపివేత**

**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబరు 1**



కొమరోలు విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోని ఆరు గ్రామాలకు ఈనెల 2వ తేదీ బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివే యనున్నట్లుగా కొమరోలు విద్యుత్ శాఖ అయ్యే ఎం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్ లో ఏర్పడిన సాంకేతిక లోపాలను నివారించి, వినియోగ దారులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరాను అందించుటకు వీలుగా, కొమరోలు సబ్స్టేషన్ పరిధిలోని తాతిరెడ్డి పల్లె ఫీడర్లో గల తాతిరెడ్డి పల్లె, కే బొంతపల్లి,సర్వేరెడ్డి పల్లె, పురుషోత్తముని పల్లె గ్రామాలతోపాటు కొమరోలు, గోపాని పల్లె గ్రామాలకు ఈ నెల 2వ తేదీ బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయవలసి వస్తున్నదని, కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# ఘనంగా డాక్టర్ కిరణ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు



**మునిసిపల్ కార్పొరేషన్ ఒంగోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 01**

జిజి హెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నామినేని కిరణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం టీడీపీ శ్రేణులు రిమ్స్ హాస్పిటల్ ఆవరణలో పేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. తనపై అభిమానంతో పుట్టినరోజు వేడుకలు జరపడం పట్ల డాక్టర్ కిరణ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందేలా చూస్తానని తెలిపారు. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు తోపాటు పలువురు ప్రముఖులు కిరణ్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివం శరణాలయం శ్రీ హరి, టీడీపీ నాయకులు మొగల్లూరి సాయి కుమార్, బెజవాడ మురళీకృష్ణ, గుమ్మడి అనీల్ కుమార్, వెలుగోటి బాలాజీ, కలవ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రి సి హెచ్ ఓ ప్రసన్న కుమారి ఉద్యోగ విరమణ




**సంతమాగులూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 01,**

సంతమాగులూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా పని చేస్తున్న నందూరి ప్రసన్న కుమారి ఉద్యోగ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. క్రైస్తవ మత బోధకులు ప్రార్థన చేసి కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ప్రసన్నకుమారి మాట్లాడుతూ 17 సంవత్సరాలుగా విధుల్లో ఎటువంటి తారతమ్యం లేకుండా, గౌరవాన్ని ఇస్తూ సహకరించిన మెడికల్ ఆఫీసర్లకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఈ ఓ భూపాల్ రెడ్డి, పీహెచ్ఎన్ రామకోటేశ్వరమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ సలీం, ఫార్మసిస్ట్ సైదా వలి, స్టాఫ్ నర్సులు, యూడీసీ రవికుమార్, నకిరేకల్ ఫార్మసిస్ట్ సలీం భాష, ఆరోగ్య సిబ్బంది, 108 సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### రైతు సంఘాల సమైక్య అధ్యక్షుడు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మొక్కజొన్న రైతుల సమావేశం





**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 01**

దళారుల చేతుల్లో మొక్కజొన్న రైతులు నలిగిపోతున్నారని గిద్దలూరు రైతు సంఘాల సమైక్య అధ్యక్షుడు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. మొక్కజొన్న రైతు సమస్యల పరిష్కారంపై గిద్దలూరులో రైతు సంఘాల సమైక్య ఆధ్వర్యంలో రైతుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. 5 నెలలుగా మొక్కజొన్న రైతులను దళారులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు రూ.50 వేలు పెట్టుబడి పెట్టి పంట సాగు చేశామని తీరా పంటను కొనుగోలు చేసి తీసుకువెళ్లి 5 నెలల సమయం దాటిన దళారులు తమకు రావాల్సిన నగదు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు రైతులు వాపోయారు.గిద్దలూరు నియోజకవర్గంలోని 6 మండలాలలో దాదాపు రూ. 100 కోట్ల రూపాయలు మొక్కజొన్న రైతులకు దళారులు బకాయి పడ్డారని రైతు సంఘాల సమైక్య అధ్యక్షుడు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. అప్పులు చేసి మరి పెట్టుబడి పెట్టారని తెచ్చిన అప్పులకు రైతులు వడ్డీలు కట్టలేక అవస్థలు పడుతున్నట్లు ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎటువంటి బాండ్లు, అగ్రిమెంట్ లేకుండా రైతులు మొక్కజొన్న పంటను పండించి దళారులతో ఇబ్బందులు పడుతున్నారని ఇదే విధంగా రైతులను ఇబ్బందులకు గురి చేస్తే మొక్కజొన్న పంటను సాగు చేయకుండా మొక్కజొన్న పంట సాగును బాయ్ కాట్ చేసేందుకు రైతులందరూ కలిసి తీర్మానించినట్లు ప్రవీణ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఈ సమావేశంలో 6 మండలాలకు చెందిన మొక్కజొన్న రైతులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని ప్రతిమ ఏర్పాటుకు 10000 వేలు ఆర్థిక సహాయం

**పెద్ద దోర్నాల పెన్ పవర్ సెప్టెంబర్ 1**

మండల కేంద్రంలోని పీర్ల చావిడి బజారు రాబోయే వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని విఘ్నేశ్వరుని ప్రతిమను ప్రతిష్టించేందుకు స్థానిక యువత సన్నాహాలు ప్రారంభించారు. ప్రతిమ ఏర్పాటుకు కావాల్సిన నిధుల సేకరణలో భాగంగా, పెద్దదోర్నాల సేఫ్టీ డ్రైవర్స్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు, వైఎస్ఆర్సిపి టీఎన్టియుసి అధ్యక్షులు షేక్ షేక్షావలి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన షేక్షావలి సమాజంలో కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సోదర భావంతో ముందుకు రావాలి. ఇలాంటి శుభకార్యాలకు సహాయం చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. ప్రతి సంవత్సరం ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంలో పీర్ల చావిడి బజార్ యువత ప్రత్యేకంగా అభినందిస్తూ కుల మతాలకు అతీతంగా సోదర భావంతో ఆర్థిక సహాయం అందించిన షేక్ షేక్షావలి నిజమైన ప్రజాసేవకుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కే వెంకటేశ్వర్లు అలియాస్ పెద్దపండు కె బాల గురవయ్య అల్లంపురి కృష్ణమోహన్ వెంకీ తదితరులు పాల్గొని సహకరించారు.



# సంక్షేమం గడప వద్దకే - లబ్ధిదారులతో ఎమ్మెల్యే కందుల ఆత్మీయ పలకరింపు

## 33వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ -అవ్వాతాతల ఆనందోత్సాహాలు

**మార్కాపురం పెన్ పవర్ సెప్టెంబర్ 1**

పట్టణంలోని 33వ వార్డులో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లబ్ధిదారుల ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, 33వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్ కలిసి సచివాలయ సిబ్బందితో ఇంటింటికీ వెళ్లి అవ్వాతాతలు, వితంతువులు, దివ్యాంగులకు స్వయంగా పెన్షన్లు అందజేశారు. ఎమ్మెల్యే తమ ఇంటికి వచ్చి పెన్షన్ ఇవ్వడంతో వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు.

ప్రతి నెలా ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ గడప వద్దకే పెన్షన్ అందుతుండటంతో కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా పోయిందని పలువురు లబ్ధిదారులు తెలిపారు. ముఖ్యంగా వృద్ధాప్యంలో ఉన్న తమకు ఈ విధానం ఎంతో ఉపశమనంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమ పాలనను ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగానే పెన్షన్లను పెంచి అవ్వాతాతలు, వితంతువులు, దివ్యాంగుల జీవితాల్లో ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని చెప్పారు. సమాజంలోని బలహీన వర్గాలకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ





కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పటాన్ ఇబ్రహీం, తాళ్లపల్లి సత్యనారాయణ, మయూరి కాసిం, గఫార్, నాసర్, చౌదరి వెంకటేశ్వర్లు, యోగి రెడ్డి, బాదురయ్య, వెంకట్ రెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం






**పెద్ద దోర్నాల పెన్ పవర్ సెప్టెంబర్ 1**

మండలం లోని పెద్ద బొమ్మలాపురం మరియు చిన్నగుడిపాడు గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది మరియు ఎల్ నీనో ప్రభావం -నివారణ కార్యాచరణ ప్రణాళిక అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి జవహర్ లాల్ నాయక్ పాల్గొని మిరప పంటను సందర్శించి రైతులకు తక్కువ నీటి తో పండే పంటలైన కంది, మినుము, బొబ్బర్లు, చిరు ధాన్యాలు సాగు చేయాలనీ, మిరప పంట సాగు చేసిన ప్రతి రైతు డ్రిప్ పద్ధతి ద్వారా నీటిని పంటకు అందించిన యడల ఎక్కువ విస్తీర్ణం లో పంటలు పండిచ్చుకోవచ్చని తెలిపారు. అలాగే కౌలు రైతులు తప్పనిసరిగా గ్రామ రెవిన్యూ అధికారి ద్వారా కౌలు కార్డులు తీసుకోవాలని తెలిపారు. ఖరీఫ్ 2026 కింద సాగు చేసిన ప్రతి పంటను ఈ పంట నమోదు ఈనెల 15 వ తేది లోపు గ్రామ వ్యవసాయ సహాయకులు వద్ద లేదా రైతు తానే స్వయంగా అప్పైమా 2.0 అప్ డౌన్లోడ్ చేసుకొని తమ పంటను తానే ఈ పంట నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే భూమి ఉన్న ప్రతి రైతు వ్యవసాయ పథకాలు లబ్ది పొందాలంటే తప్పనిసరిగా ఈపీఎఫ్ ఆర్ రైతు విశిష్ట నమోదు సంఖ్య తప్పనిసరిగా నమోదు చేసుకుంటేనే ఎరువులు, విత్తనాలు, పథకాలు అయినా అన్నదాత సుఖీభవ, పామ్ కిసాన్, ప్రొక్యూర్ మెంట్, యూరియా, డి ఏపీ కొనుగోలు చేసుకోవడానికి ఈ రైతు విశిష్ట నమోదు సంఖ్య ఉపయోగ పడుతుందాని తెలిపారు. కావున ప్రతి రైతు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి. ఈ కార్యక్రమం లో గ్రామ రెవెన్యూ అధికారి కోటయ్య, ఎంపీఈ ఓ పార్వతి బాయి, వి ఏ ఏ పార్వతి రైతులు పాల్గొన్నారు.

# మాగుంటా.. నోరు అదుపులో పెట్టుకో..!

### నీ చరిత్ర ఏంటో జిల్లా మొత్తానికి తెలుసు -జగనన్న సీటుతో గెలిచి ఇప్పుడు బాబు భజన చేస్తావా? ఇదేనా నీ విశ్వాసం

### ప్రకాశం జిల్లాకు మాగుంట కుటుంబం ఒరగబెట్టిందేంటి -క్షమాపణ చెప్పాల్సిందే.. రాంబాబు డిమాండ్



**మార్కాపురం పెన్ పవర్ సెప్టెంబర్ 1**

వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం పేరిట సాగిన అధికార కార్యక్రమాన్ని టీడీపీ భజన సభగా మార్చి, చంద్రబాబు ప్రాపకం కోసం వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై మర్యాద లేకుండా, నోటికి వచ్చినట్లు మాట్లాడిన ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డిపై మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైఎస్సార్సీపీ ఇంచార్జ్ అన్నా రాంబాబు తీవ్ర స్థాయిలో నిప్పులు చెరిగారు. మార్కాపురం వైఎస్సార్సీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాగుంట వ్యాఖ్యలపై విరుచుకుపడ్డారు. వయసులో, అనుభవంలో పెద్దవాడైన మాగుంట ఇలా సభ్యత, సంస్కారం విడిచి మాట్లాడటం దుర్మార్గమన్నారు.

**వైఎస్ కుటుంబం మేలు మరిచావా...:** అప్పట్లో దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి, ఆ తర్వాత వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాగుంట కుటుంబాన్ని సొంత కుటుంబంలా ఆదరించారని గుర్తు చేశారు. వైఎస్ఆర్ సహృదయంతో సీటిచ్చి గెలిపిస్తే, జగనన్న కూడా అదే ప్రేమతో 2019లో ఎంపీ సీటిచ్చి పార్లమెంటుకు పంపితే, ఆయన చేసిన మేలు, ఆ విశ్వాసాన్ని మరిచిపోయి ఇప్పుడు చంద్రబాబు పంచన చేరి విమర్శలు చేయడం నమ్మకద్రోహం కాదా అని ప్రశ్నించారు.

**30 ఏళ్లలో లేని ఆనందమా.. 2009, 2014లో ఏం చేశావ్..:** ముప్పై ఏళ్ల రాజకీయ జీవితంలో ఇంతటి ఆనందం ఎప్పుడూ లేదని మాగుంట చెప్పడం హాస్యాస్పదమన్నారు. 2009లో ఎంపీగా ఉన్నప్పుడు, 2014లో ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు ప్రకాశం జిల్లాకు, వెలిగొండ ప్రాజెక్టుకు మాగుంట ఏం చేశాడో చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి వెలిగొండకు ఏమీ చేయలేదని ఇప్పుడు అంటున్నావ్, మరి అదే జగనన్న ఇచ్చిన సీటుతో 2019లో గెలిచిన ఐదేళ్లూ పార్లమెంట్లో ఎందుకు నోరు మెదపలేకపోయావ్? అప్పుడు ఎందుకు అడగలేకపోయావ్? అని నిలదీశారు.

**కులం పేరుతో ఓట్లు దండుకుని..:** గత ఎన్నికల్లో మన కులపోడని ఓటేయండి అని కులాన్ని అడ్డం పెట్టుకుని ఓట్లు దండుకున్న చరిత్ర మాగుంటదే కదా అని ఎద్దేవా చేశారు. ప్రకాశం జిల్లా ప్రజలు మాగుంట కుటుంబాన్ని ఏళ్ల తరబడి నెత్తిన పెట్టుకుని ఆదరిస్తే, ఆ కుటుంబం జిల్లాకు ఒరగబెట్టిందేంటి? ఇచ్చిందేంటో చెప్పాలని సవాల్ విసిరారు. ఈ ప్రశ్నను గతంలో అడిగితే తనపై విమర్శలు చేశారని, ఇప్పుడు మళ్లీ అదే ప్రశ్న అడుగుతున్నానని అన్నారు. వెంటనే తన మర్యాద లేని వ్యాఖ్యలను ఉపసంహరించుకుని వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, వైఎస్సార్సీపీ శ్రేణులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని అన్నా రాంబాబు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# అదుపు తప్పిన స్కూల్ బస్సు

## విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం






**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 01:**

మండల పరిధిలోని తెట్టు గ్రామంలో స్కూల్ బస్సు అదుపుతప్పి, పెను ప్రమాదం తప్పిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం 40 మంది విద్యార్థినులతో వెళ్తున్న భాష్యం స్కూల్ బస్సు అదుపుతప్పిన ఘటన కలకలం రేపింది. విద్యార్థులతో బయలుదేరిన భాష్యం స్కూల్ బస్సు ఓ మలుపు వద్దకు చేరుకోగానే ఒక్కసారిగా స్టీరింగ్ సమస్యతో బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టినది. దీనితో బస్సు ఒక్కసారిగా ఆగిపోవడంతో విద్యార్థినులు భయాందోళనకు గురయ్యారు. కొంతమంది విద్యార్థినులు భయంతో బస్సు నుంచి బయటకు పరుగులు తీశారు. అక్కడే ఉన్న స్థానికులు వెంటనే స్పందించి మిగిలిన విద్యార్థులను బస్సు నుంచి బయటకు తీసుకువచ్చి సురక్షిత ప్రాంతానికి తరలించారు. అదృష్టవశాత్తూ విద్యార్థినులకు ఎటువంటి గాయాలు తగలకపోవడంతో పెను ప్రమాదం తప్పినది. విద్యార్థిని,విద్యార్థులు, వారి తల్లిదండ్రులు దీనితో ఊపిరి పీల్చుకున్నారు. విద్యార్థుల భద్రతను పట్టించుకోకుండా ఫీజులు వసూలు చేయడంపైనే యాజమాన్యం దృష్టి పెడుతోందని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కూల్ బస్సుల ఫిట్నెస్, విద్యార్థుల భద్రతపై సంబంధిత అధికారులు వెంటనే దృష్టి సారించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

### హనుమంతరాయుని పల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన షేక్ హసీనా





**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబరు 1.**

కొమరోలు మండలం హనుమంతరాయునిపల్లి గ్రామంలో మంగళవారం గిద్దలూరు మార్కెట్ యార్డు డైరెక్టర్, తెలుగు మహిళా నాయకురాలు హసీనా షేక్ లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సూచనల మేరకు హసీనా మంగళవారం కొమరోలు స్వర్ణ గ్రామ సిబ్బందితో కలిసి హనుమంతరాయని పల్లెలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. ఆ సందర్భంగా ఆమె వృద్ధుల, వితంతువుల, వికలాంగుల, శాశ్వితంగా మంచాలకు పరిమితమై జీవిస్తున్న రోగుల ఆరోగ్య పరిస్థితులు, వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషిని, గిద్దలూరు నియోజకవర్గం అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి చేస్తున్న కృషి, సేవలను ప్రజలకు వివరిస్తూ,, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి పార్టీల అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఆ కార్యక్రమంలో కొమరోలు స్వర్ణ గ్రామ సిబ్బంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు హసీనా అభిమానులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన ప్రమాదం టోల్ ప్లాజా వద్ద దగ్ధమైన ఆటో

### డ్రైవర్ అప్రమత్తంతో ఆరుగురు ప్రయాణికులు సురక్షితం





**సంతమాగులూరు, పెన్ పవర్ సెప్టెంబర్ 01,**

అద్దంకి నార్కట్పల్లి రహదారిలో ఏల్చూరు టోల్ ప్లాజా సమీపంలో ప్యాసింజర్ ఆటో దగ్ధమైన ఘటన మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. అందిన సమాచారం మేరకు ఆటోలో ప్రయాణిస్తున్న ఆరుగురు ప్రయాణికులు, డ్రైవర్ సురక్షితంగా బయటపడటంతో పెను ప్రమాదం తప్పింది. సంతగుడిపాడు నుంచి కొప్పెరపాడు గ్రామానికి కూలీలను తీసుకెళ్లి తిరిగి వస్తున్న నాలుగు చక్రాల ప్యాసింజర్ ఆటోలో ఆరుగురు ప్రయాణికులతో పాటు డ్రైవర్ ఉన్నారు. టోల్గేట్ దాటిన కొద్దిదూరంలో ఆటో బ్యాటరీ వద్ద వైరింగ్లో షార్ట్ సర్క్యూట్ ఏర్పడినట్లు తెలుస్తోంది. దీంతో ముందుగా పొగలు రావడంతో అప్రమత్తమైన ప్రయాణికులు, డ్రైవర్ వెంటనే ఆటో నుంచి దిగిపోయారు. అనంతరం మంటలు వ్యాపించడంతో ఆటో పూర్తిగా దగ్ధమైంది. ప్రయాణికులు సకాలంలో ఆటో నుంచి బయటపడటంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# భూపతి రాజూ..! -మీ రాజకీయం ఎవరికోసం





**గిద్దలూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 1**

ఏ.పీ అమరావతి ఉద్యోగ జెఏసి నాయకులు బొప్పరాజు వెంకటేశ్వర్లు పై భూపతిరాజు రవీంద్రరాజు చేసిన విమర్శలను మార్కాపురం జిల్లా వీఆర్వోల సంఘం అధ్యక్షుడు వైపి రంగయ్య తీవ్రంగా ఖండించారు.కూటమి ప్రభుత్వ తీరుపై ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలోని సుమారు ఎనిమిది లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలు, పీఆర్సీ సాధన కోసం జరుగుతున్న పోరాటంలో చీలిక తెచ్చేలా వ్యవహరిస్తున్న వీఆర్వోల రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్ర రాజు వైఖరిపై మార్కాపురం జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ అధ్యక్షుడు వైపి రంగయ్య తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి, నేడు రాష్ట్ర ఆదాయంలో 98 శాతం ఉద్యోగుల జీతాలకే సరిపోతుందంటూ శ్వేతపత్రాలు విడుదల చేయడంపై ఆయన మండిపడ్డారు. గతంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలోనూ, నేడు కూటమి ప్రభుత్వంలోనూ పూటకొక మాట మారుస్తూ భూపతిరాజు రెండు నాలుకల ధోరణి ప్రదర్శిస్తున్నారని వై.పి. రంగయ్య విమర్శించారు. ఎనిమిది లక్షల మంది ఉద్యోగులకు మేలు జరగాలని కోరుతున్న బొప్పరాజుపై ఆయన చేస్తున్న వ్యాఖ్యలు ఎవరి మెప్పుకోసమని నిలదీశారు. అధికారులతో సత్సంబంధాలు దెబ్బతీసేలా, వీఆర్వోల సమస్యలకు పీటముడి వేసేలా భూపతిరాజు ప్రకటనలు ఉన్నాయని ఆరోపించారు. అలాగే మంగళవారం ప్రభుత్వ తీరును ఎండగడుతూ, బొప్పరాజు చేపడుతున్న ఉద్యమానికి మద్దతుగా మార్కాపురం గిద్దలూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద వీఆర్వోలు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ వీఆర్వోల సంఘం అధ్యక్షుడు డి. ఖాసిం వలి, వీఆర్ఏల రాష్ట్ర కార్యదర్శి ఓర్సు ఆంజనేయులు, గ్రామ సర్వేయర్ల సంఘ నాయకుడు డి. ఖాజవలి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘ మండల కార్యదర్శి భాస్కర్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్లు ఏ. నాయబ్ హుస్సేన్, షేక్ ఇబ్రహీం ఖలీల్, మండల వీఆర్వోల అధ్యక్షుడు ఏ. వెంకట రామయ్య, కార్యదర్శి బి. రాజశేఖర్ రెడ్డి, మహిళా విభాగం నాయకురాలు సి.హెచ్. స్వర్ణలత రెడ్డి తదితరులు పాల్గొని ఉద్యమ గళాన్ని వినిపించారు.

## విద్యార్థులకు హెచ్ఐవి పై అవగాహన



**మునిసిపల్ కార్పొరేషన్ ఒంగోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 01**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ, గ్రో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని లింగంగుంట గ్రామంలోని జడ్పీ హైస్కూల్లోని విద్యార్థులకు మంగళవారం హెచ్ఐవి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చిన్న చూపు లేకుండా ఎలాగ సమాజంలో కలిసి జీవించాలి, సుఖ వ్యాధులు చికిత్స గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రో ప్రాజెక్టు మేనేజర్ బాషా, హెడ్మాస్టర్ శ్రీనివాసులు, పద్మ, భవాని, ఏఎన్ఎం ఆదిలక్ష్మి, సుజనా, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సేఫ్టీ డ్రైవర్ డే వేడుకలు





**పెద్ద దోర్నాల పెన్ పవర్ సెప్టెంబర్ 1**

డ్రైవర్ నియమ నిబంధనలు పాటించి తన జీవితాలను రక్షించుకోవడంతో పాటు సురక్షితంగా గమ్య స్థానంకు చేర్చే బాధ్యత డ్రైవర్ కీలక పాత్ర అని సేఫ్టీ డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ షేక్షావలి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని డ్రైవర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సేఫ్టీ డ్రైవర్ యూనియన్ ఫౌండేషన్ అన్వర్ భాష ఆదేశాల మేరకు యూనియన్ అధ్యక్షుడు షేక్ షేక్షావల్లి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు మొదట సేఫ్టీ డ్రైవర్ కార్యాలయం నుండి నటరాజ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జై డ్రైవర్ జై జై డ్రైవర్ అంటూ నినాదాలు చేశారు అనంతరం సేఫ్టీ డ్రైవర్ కార్యాలయం లో కేక్ కట్ చేసి డ్రైవర్స్ డే వేడుకలు కొనసాగించారు. ఈ సందర్భంగా సేఫ్టీ డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ మానవజాతి మనుగడలో డ్రైవర్ పాత్ర కీలకమని అన్నారు. ప్రతి డ్రైవర్ నియమ నిబంధనలు పాటించి తన జీవితాలను రక్షించుకోవడంతో పాటు ప్రయాణికులను సురక్షగతంగా గన్య స్థానాలు చేర్చే బాధ్యతతో ఉండాలని పిలుపునిచ్చారు, అనంతరం సేఫ్టీ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టెంట్ హౌస్ యూనియన్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో షేక్ సర్దార్, దాసు వెంకీ రాజు, పీరా చాను చిన్న గాలయ్య, సాయి, శేషు ,అనిల్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగొండ ప్రాజెక్టు నీటి విడుదల చేసిన సందర్భంగా నియోజకవర్గం నాయకులతో కలిసి ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 01**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు నిన్న వెలుగొండ ప్రాజెక్టు జాతికి అంకితం చేస్తూ నీటిని విడుదల చేశారు ఈరోజు మనము ఇతిహాసంలో అపర భగీరధుడని మనం చూడలేదు వారు దివి నుండి భూమికి నీటిని తెచ్చినారు,అని విన్నాం పశ్చిమగోదావరి జిల్లాల వారు 200 సంవత్సరాల క్రితం ధవలేశ్వరం ఆనకట్ట కట్టిన సర్ ఆర్థర్ కాటన్ ని గుర్తు చేసుకుంటారు కానీ నేడు అపర భగీరధుడిగా సర్ ఆర్థర్ కాటన్ ను మైమరిపించేలా మన ప్రాంతాలకి కృష్ణా జలాలు గ్రావిటీ ద్వారా నియోజకవర్గానికి నీరు రావడం వలన మన యొక్క మనసులు ఆనందంతో పొంగి పొంగిపోయ్యాయనిమన ప్రాంతాలు అభివృద్ధి పరంగా బాగుపడుతున్నాయని మీరు వచ్చింది మన ప్రాంతాలు బాగుపడుతున్నాయి మా పిల్లల బతుకులు బాగుపడుతున్నాయి రైతాంగం ముఖంలో సంతోషం కనబడేటటువంటి పరిస్థితి అయితే ఈరోజు అధికారంలో ఉన్నటువంటి తెలుగుదేశం పట్ల ఈరోజు ప్రతిపక్ష పార్టీ అయినటువంటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విషయం చిమ్మడం చాలా విడ్డూరమైనటువంటి విషయం అన్నాయారు ఈ రెండు సంవత్సరాల కాలంలో గౌరవ ముఖ్యమంత్రి నిర్వాసితులకు 918 కోట్లు 2350 కోట్ల చేస్తే ప్రాజెక్టు కంప్లీట్ అవుతే అప్పుడు 2024 లో హడావుడిగా ఫిబ్రవరి నెలలో ప్రాజెక్ట్ జాతికి అంకితం అన్నారు కానీ మీరు ఏమని ఇచ్చారు రాజ మార్గం లాగా నడిచి వచ్చారు ఇప్పుడు మా ముఖ్యమంత్రి అక్కడికి వెళ్లలేదు నీళ్ల దగ్గర నిలబడి ఆ యొక్క గోదావరి తల్లి మన కృష్ణ తల్లికి జల హారతులు ఇచ్చి ఆమెకి స్వాగతించి నీళ్లు పరవశించేటటు ప్రవహించేటట్లు చేశారని పేర్కొన్నారు

ఈరోజు పశ్చిమ ప్రకాశం పట్ల నిజమైన ప్రేమ ఉన్నటువంటి వ్యక్తి చంద్రబాబు నాయుడు జిల్లా ఇచ్చారు వెలిగొండ నీళ్లు ఇచ్చారు హార్టికల్చర్ హబ్ కింద రాయలసీమ జిల్లాలతో పాటు చేర్చారు . ఈ ప్రాంతం యొక్క





రూపు రేఖలు మారిపోతున్నాయి, భూముల ధరలు పెరగబోతున్నాయి , రైతాంగ స్తితి గతులు మారిపోతున్నాయి అన్ని విధాలుగా మన కుటుంబాలు మా పిల్లలు మా ప్రాంతం అభివృద్ధి చేసిన చంద్రబాబునాయుడు అందుకే మంచి మనిషి నా మాటలు అంటారు మీరు ఒకటి అయితే చెబుతున్నాను మంచి చేసే వాళ్ళని గుండెలో పెట్టి చూసుకునేటువంటి వ్యక్తిని గుర్తు పెట్టుకోవడం విషయంలో గానీ మేము ముందుంటాం ఇది మాత్రం నిజం. అదే మాకు మోసం మాటలు చెప్పినటువంటి వాళ్ళని అది కూడా నేను ఏం చేయాలో తెలిసినటువంటి వాళ్ళం కాబట్టి 24 ఎన్నికలలో మనం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదని తెలియజేస్తూ రాబోవు రోజులలో ఈ ప్రాంతం అభివృద్ధికి మరలా చెప్పారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇది ఫేస్ 1,119,000 ఎకరాలకు నీరు అందుతుంది ఐదు లక్షల మందికి త్రాగునీరు అందుతుంది గిద్దలూరు నియోజకవర్గానికి కూడా త్రాగునీరు వస్తుంది అలాగే సెకండ్ ఫ్లేస్ లో 2028 నాటికల్లా కంప్లీట్ చేస్తానని చెప్పారు మొత్తానికి మొత్తంగా ఈ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఏదైతే భగీరధుల్లాగా ఒక కాటన్ దొరలాగా మాకు ఉన్నటువంటి వ్యక్తి మన చంద్రబాబు నాయుడు ని సందర్భంగా తెలియజేస్తున్నాను అని చెప్పారు.

## అల్లినగరం హై స్కూల్లో హిందీ అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ గా చేరిన షాలిని



**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబరు 1**

కొమరోలు మండలం అల్లినగరంలో గల మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్లో ఖాళీగా ఉన్న హిందీ ఉపాధ్యాయ పోస్టులో హిందీ అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ ఎస్ షాలినిని నియమించారు. ఆ పాఠశాలలో హిందీ స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న పిచ్చయ్యకు తెలుగు అధ్యాపకులుగా పదోన్నతి కల్పించి బదిలీ చేశారు. దీనితో ఆ పాఠశాలలో హిందీ పోస్టుకు ఖాళీ ఏర్పడింది. సదరు పోస్టులో హిందీ అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ గా ఎస్ షాలిని ని విద్యాశాఖ అధికారులు ఏమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ మేరకు షాలిని మంగళవారం సాయంత్రం హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మామిడి పద్మజ కు నియామక పత్రం అందించగా, హెచ్ఎం పద్మజ షాలినీని పాఠశాలలో చేర్చుకుని అభినందించారు.

## అర్హులందరికీ పెన్షన్లు

### ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్



**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు సెప్టెంబర్ 01**


రాష్ట్రంలోని అర్హులైన వారందరికీ ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లను ప్రభుత్వం ఇస్తోందని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. మంగళవారం ఒంగోలు 8వ డివిజన్ తూర్పు క్రిస్టియన్ పాలెంలో ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే పింఛన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన వారందరికీ 4 వేల రూపాయల చొప్పున పింఛన్ ఇస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో 8 లక్షల మందికి కొత్తగా పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. టిడ్కో ఇళ్లను కూడా త్వరితగతిన లబ్దిదారులకు అందిస్తామన్నారు. అమృత్ - 2 పథకం కింద పైపు లైన్ పనులను 8వ డివిజన్ నుండే ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, పీడీసీసీ బ్యాంకు పర్సన్ ఇంచార్జి డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, ఒంగోలు ఎ.ఎం.సి. చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, టిడిపి నగర అధ్యక్షులు బండారు మదన్, మాజీ మేయర్ గంగాడ సుజాత, టిడిపి నాయకులు కామేపల్లి శ్రీనివాసరావు, దాచర్ల రమణయ్య, బొడ్డపాటి వెంకట్, ఖైరపునేని తిరుపతిరావు,తదితరులు పాల్గొన్నారు.

## అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు సెప్టెంబర్ 01**

మద్దిపాడు మండల పరిధిలోని గ్రోత్ సెంటర్లో గల ఏపీఎస్పీ ఏడవ బెటాలియన్ లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు కమాండెంట్ మురళి ఓ ప్రకటనలో తెలిపారు. రికార్డు అసిస్టెంట్-1, ఆఫీస్ సబార్డినేట్-1, స్లీపర్-09, కుక్-14, స్కావెంజర్-03, దోబీ-05, బార్బర్-04 పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 1వ తేదీ నుండి 11వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు పూర్తి చేసిన దరఖాస్తులను గ్రోత్ సెంటర్ లో గల ఏడవ బెటాలియన్ కార్యాలయంలో అందించాలన్నారు. పోస్టులకు సంబంధించి విద్యార్హతలు, జీతాలు మరిన్ని వివరాలు కోసం https://prakasam.ap.gov.in వెబ్సైట్ ను సందర్శించాలన్నారు.

## జిల్లా కలెక్టర్ లతో సీసీఎల్ఏ, స్పెషల్ సీఎస్ టు గవర్నమెంట్ జయలక్ష్మి -వీక్షణ సమావేశం







**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు సెప్టెంబర్ 01**

మంగళవారం ఉదయం అమరావతి నుంచి సీసీఎల్ఏ, స్పెషల్ సీఎస్ టు గవర్నమెంట్ జయలక్ష్మి జిల్లా కలెక్టర్ లతో మంగళవారం నిర్వహించిన వీక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పి రాజబాబు క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె భూముల రీ సర్వే, పి జి ఆర్ ఎస్, 22 ఏ తదితర అంశములపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ జీవోలు రెవెన్యూ కాన్ఫరెన్స్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారులు ఎప్పటికప్పుడు ఆయా గ్రామాలలో తిరిగి మండల రెవెన్యూ అధికారి లాగిన్స్ లో పి జి ఆర్ ఎస్ పెండింగ్ లేకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అక్టోబర్ నెల వరకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయాలని తదనుగుణంగా ఒక సమగ్ర ప్రణాళిక రూపొందించుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. భూముల రీ సర్వే, పిజిఆర్ఎస్ లలో వెనుకంజలో ఉన్న మండలాల రెవెన్యూ అధికారులపై, అలసత్వం వహించిన అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రీసర్వే పూర్తి చేసిన గ్రామాలలో పట్టాదారు పాస్ పుస్తకాలు సత్వరమే అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలు సేకరించాలన్నారు. ప్రతి అర్జీ దారునితో ఫోన్ లో మాట్లాడి వారి సంతృప్తి స్థాయి ని పెంచాలని సూచించారు. సెన్సస్ -2027 నిర్వహణపై ప్రభుత్వ సూచనలు విధిగా పాటించి నిర్దేశిత గడువులోపల పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వెంకటరమణ, పి జి ఆర్ ఎస్ పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిజయపురంలో ఎంపీ మాగుంట క్షేత్ర సందర్శన



**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు సెప్టెంబర్ 01**

అధ్యయన సందర్శన కార్యక్రమంలో భాగంగా గృహ, పట్టణ వ్యవహారాల పార్లమెంటు కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మంగళవారం కేంద్ర పాలిత ప్రాంతమైన అండమాన్ నికోబార్ దీవులలోని శ్రీవిజయపురం నగర్ సిటీలో నూతన సాంకేతిక నగర ప్రాజెక్టు క్షేత్ర సందర్శన నిర్వహించారు.ఈ సందర్శనలలో సంబంధిత అధికారులు కోరిన సదుపాయాలు, చేసిన సూచనలను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలియజేశారు.

## రాహుల్ గాంధీపై కేసు పిరికిపంద చర్య - కాంగ్రెస్ పార్టీ నేతలు

**మునిసిపల్ కార్పొరేషన్ ఒంగోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 01**

ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీ రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన కార్యక్రమం అనంతరం చోటుచేసుకున్న "శుద్ధీకరణ" ఘటనపై ప్రశ్నించిన కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పై ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఒంగోలులోని స్థానిక బాబూజీ మార్కెట్ కాంప్లెక్స్ వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఒంగోలు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవి రెడ్డి ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. దళితుల పట్ల వివక్షకు సంబంధించిన ఏ ఘటన జరిగినా దానిని ప్రశ్నించడం ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ ఉన్న హక్కు అని, సామాజిక న్యాయం, సమానత్వం, అంటరానితనం నిర్మూలన కోసం మాట్లాడిన రాహుల్ గాంధీపై కేసు నమోదు చేయడం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, ఏపీ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఈదా సుధాకర్ రెడ్డి, ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బి.ఆర్ గౌస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవి రెడ్డి





ఆదినారాయణ రెడ్డి, కొండేపి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త శ్రీపతి సతీష్ , జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్, గోరంట్ల కోటేశ్వరరావు, తెలగలపూడి బుజ్జి, ఎం జాకబ్, లీగల్సెల్ జిల్లా అధ్యక్షులు సుదర్శి రవి, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి రఫీ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు ఉంగరాల శ్రీనివాసరావు, లతీఫ్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగులు విధులు

**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు సెప్టెంబర్ 01**

ఏపీ జెఏసి అమరావతి రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు పిలుపుమేరకు ప్రకాశం జిల్లా ఏపీ జేఏసీ ఆధ్వర్యంలో జేఏసీ భాగస్వామ్య సంఘాల ఉద్యోగులు నాయకులు కలసి కార్యాచరణ సమితి ఏర్పడి ఉద్యమ బాట పట్టారు. అందులో భాగంగా ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు పరిష్కారం కోసం దశల వారి ఆందోళన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మంగళవారం ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి కలెక్టర్ కార్యాలయంలో అన్ని శాఖల ఉద్యోగులు విధులకు హాజరయ్యారు. ఉద్యోగుల కోర్కెలను రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పరిష్కారం చేయాలని నినాదాలు చేశారు. 5 వ తేదీ వరకు నల్ల బ్యాడ్జి పెట్టుకుని విధులకు హాజరు కావాలని, అలానే 3 వ తేదీ మధ్యాహ్నం భోజన విరామ సమయములో కలెక్టర్ కార్యాలయంలో నిరసన కార్యక్రమం చేపట్టాలని ఆ కార్యక్రమానికి ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మెన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు పాల్గొంటారని ఏపీ జేఏసీ ప్రకాశం జిల్లా చైర్మన్ జి. ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఊతకోలు శ్రీనివాసరావు, ప్రభాకర్ రావు, మహిళా ఉద్యోగులు, ఏపీజేఏసీ అమరావతి అనుబంధం సంఘాలు, ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

